# వేడుకగా చక్రతీర్థముక్కోటి



తిరుమల,డిసెంబర్ 2ప్రభాతవార్తప్రతినిధి:

కార్తీకమాసంలో మంగళవారం చక్రతీర్థముక్కోటి వేడుకగా జరిగింది. శ్రీవారి ఆలయ అర్చకులు. పరిచారకులు ,భక్తులు మంగళవారం ఉదయం మంగళవాయిద్యాల నడుమ ఆలయం నుండి ఊరేగింపుగా చక్రతీర్థానికి చేరుకున్నారు. అక్కడ చక్రత్తాళ్వారుకు, నరసింహస్వామికి, ఆంజనేయస్వామికి అభిషేకాలు, పుష్పాలంకరణలు చేశారు.ప్రత్యేక హారతులిచ్చి భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు.


# తిరుపతి - చిత్తూరు



తెలుగు జాతీయ దినపత్రిక

వార్త




# తీరంలో అలల ఉధృతి..



కోట, డిసెంబర్ 2 ప్రభాతవార్త

బంగాళాఖాతంలో దిత్వా తుపాను నేపథ్యంలో కోట మండలంలోని తీరప్రాంతంలో సముద్రం వెంబడి అలల ఉధృతి పెరిగింది. మంగళవారం తహశీల్దార్ కె.జయజయరావు కోట చల్లా కాలువ, గూడలి, తదితర గ్రామాల్లో పర్యటించి ప్రజలను అప్రమత్తం చేశారు. మత్స్యకారులు వేటకు వెళ్లకుండా ముందస్తు హెచ్చరికలు జారీ చేశారు. గత మూడు రోజులగా ఆకాశం మేఘ్నాతమై జిల్లాంతాట భారీ వర్షాలు కురుస్తున్నాయి.కోట మండలంలో వరినాట్లును రైతులు ముమ్మరంగా వేశారు. ఇప్పటికీ వర్షాలుతో పోలాల్లో నిండిపోయాయి. మరో రెండు రోజుల వర్షాలు కురుసే అవకాశం ఉందని వాతావరణ శాఖ ప్రకటించడంతో అన్నదాతలోల భయం కొనసాగుతోంది.

# ఎడతెరపిలేని వాన

## రాకపోకలకు అంటంకం





చెరువులను తలపిస్తున్న పంట పొలాలు చిట్టత్తూరురోడ్డుపై అడ్డుకుంటున్న నీరు.

తొట్టంబేడు,డిసెంబర్ 2 ప్రభాతవార్త

దిత్వాతుఫాను తొట్టంబేడు మండలంలోని పలు ప్రాంతాలకు రాకపోకలు స్థంభించాయి. మండలంలో రబీ ముందస్తు పంటలు వేసుకున్న రైతులు కళ్ళ ముందే ఎడతెరపిలేని వానలతో జనజీవనం స్థంబించింది.మంగళవారం ఉదయం నుంచి ఓ వైపు ఎడతెరపి లేని వాన మరో వైపు ఎముకలు కొరికే చలితో జనం గడగడలాడుతున్నారు.మంగళవారం 76.4 మి.మీల వర్షపాతం నమోదైనట్లు అధికారులు వివరించారు. వర్షాలతో పంట పొలాలు చెరువులుగా దర్శనమిస్తున్నాయి. వేలరూపాయల పెట్టుబడులు పెట్టిన అన్నదాతలు ఏం చేయాలో దిక్కుతోచని స్థితిలో కొట్టుమిట్టాడుతున్నారు. మండలంలో సుమారు 10వేల ఎకరాల్లో వరి పంట వేసినట్లు సమాచారం.దాదాపు అన్ని ప్రాంతాల్లో వరి నార్లు పోసి ఉన్నారు. కొన్ని చోట్ల నాట్లు వేసారు. అయితే ఎడతెరపిలేని వానతో పంట పొలాల్లో నీళ్ళు నిలవటంతో నార్లు మురిగిపోయాయి. ముఖ్యంగా కన్నలి చెరువు కింద వేసిన నార్లు మురిగిపోతుండటంతో అన్నదాతలు మళ్ళీ పెట్టుబడులు ఎక్కడ నుంచి తీసుకురావాలని వాపోతున్నారు. పలు ప్రాంతాల్లో వాగులు వంకలు పొంగి పొర్లుతుండటంతో పంట పొలాల్లో చెరవులుగా మారాయి. వర్షపు నీరు బయటకు పోకపోవటంతో వంటలు నాశనమైనట్లు రైతులు వివరించారు.కాగా మండలంలోని ప్రధాన కారాకోల్లుకు వెళ్ళాలంటే కాలువ అడ్డుకుంటుంది.సుమారు పది గ్రామాలకు రాకపోకలు స్థంభించాయి. కాగా సుమారు 20 గ్రామాలకు అడ్డుగా ఉన్న చిట్టత్తూరు కాలువ పొంగి పోర్లుతుండటంతో పరిస్థితి ఆగమ్యగోచరంగా మారింది.అంతేకాక వర్షాలతో ఆర్అండ్బి రోడ్లకు భారీ నష్టం వాటిల్లింది. చిట్టత్తూరు ఏరు పొంగిపోర్లుతుండటంతో రాకపోకలు స్థంబించాయి. అయితే ఎలాంటి ప్రమాదం జరగకుండా ముందుజాగ్రత్తగా ఎస్ఐ బలరాం కాలువల వద్ద పర్యవేక్షిస్తున్నారు.

# తిరుపతి సమగ్రాభివృద్ధికి 'గ్రేటర్ తిరుపతి నగరపాలకసంస్థ' కావాల్సిందే !

## సూళ్లూరుపేట, శ్రీకాళహస్తి ఆర్డీఓ కార్యాలయాల నిర్మాణం - 10మండల కార్యాలయాల మరమ్మతులకు బడ్జెట్లో నిధులు డిఆర్సిలో జిల్లా ఇన్ఛార్జిమంత్రి అనగాని



తిరుపతి కలెక్టరేట్, డిసెంబర్, 2 ప్రభాత వార్త :

తిరుపతినగరం మరింతగా అదనపు అభివృద్ధికి గ్రేటర్ తిరుపతి మున్సిపల్ కార్పొరేషన్ ఏర్పాటు కావాల్సిన అవసరం ఉందని రాష్ట్ర రెవెన్యూ, రిజిస్ట్రేషన్లు, స్టాంప్స్ శాఖ,తిరుపతి జిల్లా ఇన్చార్జి మంత్రి అనగాని సత్యప్రసాద్ సూచించారు. తిరుపతి నియోజకవర్గంలో 22ఏలో ఉన్న భూములు దేవాదాయశాఖ పరిధిలో లేకుంటే అలాంటి భూములు 22ఏ నుండి తొలగించేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. సూళ్లూరుపేట, శ్రీకాళహస్తి ఆర్డీవో కార్యాలయాల నిర్మాణానికి, కోట, వాకాడు, బాలాయపల్లి, వెంకటగిరి,ఒజిలీ ,పెల్లకూరు,సత్యవేడు,తొట్టంబేడు, నాగలాపురం, నారాయణవణం కార్యాలయాల మరమ్మతులకు రానున్న బడ్జెట్లో నిధులు కేటాయిస్తామన్నారు.మంగళవారం ఉదయం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జిల్లా అభివృద్ధి కార్యక్రమాలపై జిల్లా సమీక్ష సమావేశం జరిగింది. తిరుపతి మున్సిపల్ కార్పొరేషన్ ప్రస్తుతం 30.174 చదరపు కిలోమీటర్ల పరిధిలో విస్తరించి ఉందని, దీన్ని మరింతగా అభివృద్ధి చేసేందుకుఅదనంగా 270.23 చదరపు కిలోమీటర్ల కు విస్తరించాల్సి ఉందన్నారు. ఎన్నో ఏళ్లుగా పరిష్కారం కానీ శెట్టిపల్లి సమస్యను పరిష్కరించడం జరిగిందని ఇందుకు సంబంధించి నిర్ణీత గడువులోగా సంబంధిత లబ్ధిదారులకు పట్టాలను అందజేయాలన్నారు. జనవరి 2026 సంవత్సరంలో ఫ్లెమింగో ఫెస్టివల్ ను మరింత ఘనంగా నిర్వహించాలని సూచించారు. జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్ వెంకటేశ్వర్ మాట్లాడుతూ మొంథా తుఫానుతో జిల్లాలో తీసుకున్న నివారణ చర్యలపై, సహాయక కార్యక్రమాలపై మంత్రి అధికారుల పనితీరును అభినందించారు.నవంబర్ 6న కెవిబి పురం మండలం, ఓలూరు రాయలచెరువు తెగిపోవడంతో పోలీసు, రెవెన్యూ ,ఇతర జిల్లా అధికారుల సమన్వయంతో సకాలంలో స్పందించి నివారణ చర్యలు చేపట్టామన్నారు.నాలుగైదు రోజుల్లోనే సాధారణ స్థితికి తీసుకురావడం జరిగిందన్నారు. తిరుపతి రూరల్, చంద్రగిరి, రేణిగుంట ,ఏర్పేడు, ఆర్ సి పురం లకు చెందిన 63 గ్రామపంచాయతీలను కార్పొరేషన్ లో కలిపేందుకు ప్రతిపాదించామని 13 గ్రామ పంచాయతీలు మాత్రమే ఆమోదం తెలిపారన్నారు. హాథీ రాంజీ మఠం సంబంధించి నివేదికను ప్రభుత్వానికి పంపుతున్నామన్నారు. జిల్లాలో అందరికీ ఇల్లు కార్యక్రమంలో గృహాలను మంజూరు చేసేందుకు భూసేకరణకు వెళ్లాల్సి వస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్. ఎల్. సిలు బల్లి కల్యాణ చక్రవర్తి, సిపాయి సుబ్రహ్మణ్యం, తిరుపతి జిల్లా ఎమ్మెల్యేలు పులిపర్తి నాని , శ్రీనివాసులు, బొజ్జల సుధీర్ రెడ్డి, నెలవల విజయశ్రీ, కోనేటి ఆదిమూలం, రామకృష్ణ, పాశం సునీల్ కుమార్, తుడా చైర్మన్ దివాకర్ రెడ్డి, క్లీన్ అండ్ గ్రీన్ బ్యూటిఫికేషన్ చైర్మన్ సుగుణమ్మ, యాదవ్ కార్పొరేషన్ చైర్మన్ నరసింహా యాదవ్, డి సి సి చైర్మన్ రాజశేఖరరెడ్డి, వన్నియకుల క్షత్రియ కోఆపటివ్ చైర్మన్ రాజన్, పలు కార్పొరేషన్ల ఛైర్మన్లు, జిల్లా ఎస్పీ ఎల్. సుబ్బరాయుడు, ఇంచార్జి జాయింట్ కలెక్టర్ , మునిసిపల్ కమీషనర్ ఎన్ మౌర్య, ట్రైని కలెక్టర్ సందీప్ రఘు వాన్సీ, జిల్లా అటవీ శాఖ అధికారి సాయి బాబా, జిల్లా రెవెన్యూ అధికారి జి నర్సింహులు,ఆర్డివోలు రామ్మోహన్, బానుప్రకాష్ రెడ్డి, కిరణ్మయి, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ రోజమాండ్, సాంఘిక సంక్షేమ శాఖ డిడి విక్రమ్ కుమార్ రెడ్డి, డీపీ ఓ సుశీలా దేవి, డ్వామా పిడి శ్రీనివాసరావు, సి పి ఓ వెంకటేష్, డి ఎమ్ అండ్ హెచ్ ఓ బాలకృష్ణ నాయక్, డి ఈ ఓ, కుమార్, ప్రసాద్ రావు, ఏపీఐఐసీ జోనల్ మేనేజర్లు విజయ్ భరత్ రెడ్డి, ఎల్. శివకుమార్, ఎక్సైజ్ నాగమల్లేశ్వర రావు, ల్యాండ్ అండ్ సర్వే శాఖ అధికారి, అరుణ్ కుమార్, ఆర్ టి ఓ మురళి మోహన్, ఆర్ అండ్ బి ఎస్ ఇ రాజా నాయక్ అన్ని ప్రభుత్వ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# మునిగిన పంట పొలాలు - దిక్కుతోచని స్థితిలో రైతన్నలు



బుచ్చినాయుడు కండ్రిగ, డిసెంబరు 2 ప్రభాతవార్త:

దిత్వా తుఫాను ప్రభావంతో మండలంలో కురుస్తున్న వర్షాలు వలన పంట పొలాలు నీటమునిగాయి. నీటి ప్రవాహంతో మునిగి కుళ్లిపోతున్న వరి పైర్లను చూసి రైతన్నలు దిక్కుతోచక అల్లాడుతున్నారు. వరి నారిమలు ఏర్పాటు దశ నుంచి వరినాట్లు పంట కోత వరకు రైతులకు కష్టాలు పడుతూనే ఉన్నారు. అష్ట కష్టాలు పడి పంట సాగు చేస్తే రైతన్నలకు నష్టాలే మిగులుతున్నాయి. వ్యవసాయమే జీవనాధారంగా భూమి నమ్ముకుని పంటలు సాగు చేస్తున్న రైతులు ప్రతి ఏటా ప్రకృతి వైపరీత్యాల వలన నష్టాలను బారిన పడి అప్పుల ఊబిలో ఊరికి పోతున్నారు. వ్యవసాయం మానుకోలేక వేరే పనులు చేయలేక అల్లాడుతున్నారు. పంట నష్టాలు జరిగినప్పుడు ప్రభుత్వ అధికారులు నివేదికలు మాత్రమే సేకరిస్తున్నారే తప్ప పంట నష్ట పరిహారం ఎన్నడూ అందించిన దాఖలాలు లేవని పలువురు రైతులు వాపోయారు. పంట బీమా అంటారు, బీమాఎవరికి వర్తింపచేయడం..? ప్రభుత్వాలు ఎన్ని మారినా రైతును తలరాతలు మాత్రం మారడం లేదు. రైతు రుణమాఫిలు సరిపోదు విపత్తుల వలన పట్ల నష్టపోయిన రైతులు కూడా ఆదుకోవాలని కోరుతున్నారు.

# పల్ప్ ఫ్యాక్టరీలకు వ్యతిరేకంగా మామిడి రైతుల నిరసన

## - జాతీయ రహదారిలో రోడ్డెక్కిన రైతులు, కిమీ మేరకు ట్రాఫిక్ స్తంభన



గుడిపాల, డిసెంబర్ 2 ప్రభాతవార్త:

మామిడి రైతులకు చెల్లించాల్సిన చెల్లింపులపై నిర్లక్ష్యం వహిస్తున్న మామిడి పల్ప్ ఫ్యాక్టరీల వైఖరికి నిరసనగా గుడిపాల మండలం మామిడి రైతులు మంగళవారం రోడ్డెక్కారు. చిత్తూరు-వేలూరు జాతీయ రహదారిలోని 189 కొత్తపల్లి గ్రామం వద్ద మామిడి రైతులు రోడ్డుపై బైఠాయించి పల్ప్ ఫ్యాక్టరీల వైఖరిని నిరసిస్తూ నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మామిడి రైతులు మాట్లాడుతూ ప్రభుత్వం మామిడి రైతులకు చెల్లించాల్సిన ప్రోత్సాహక ధర కేజీకి రూ.4 ఇది వరకు రైతుల ఖాతాలో జమ చేసిందని అయితే ఫ్యాక్టరీలు కేజీకి ఇస్తామని ప్రకటించిన రూ.8 ఇప్పటి వరకు చెల్లించలేదని ధ్వజమెత్తారు. అలాగే కొన్ని ఫ్యాక్టరీలు రైతులకు చెల్లించాల్సిన మొత్తంలో కొంత మొత్తం చెల్లిస్తున్నాయని పూర్తి స్థాయి మొత్తం చెల్లించాలని డిమాండ్ చేశారు. ఈ విషయంపై కలెక్టర్, ఇతర ఉన్నత అధికారుల దృష్టికి తీసుకెళ్ళినప్పటికీ ఫ్యాక్టరీలు మాత్రం కేజీకి రూ.8 చెల్లించడం లేదని వాపోయారు. ప్రభుత్వం నిర్ణయించిన మేరకు ధర చెల్లించని పల్ప్ ఫ్యాక్టరీలపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. రైతులు రోడ్డుపై బైఠాయించడంతో ట్రాఫిక్ స్తంభించడంతో సంఘటనా స్థలంకు చిత్తూరు డిఎస్పీ సాయినాధ్, వెస్ట్ సర్కిల్ ఇన్స్పెక్టర్ శ్రీధర్నాయుడు, అర్డీఓ శ్రీనివాసులు, తహసిల్దారు శ్రీనివాసులు, ఎస్ఐ రామ్మోహన్, మండల దేశం అధ్యక్షులు సుబ్రమణ్యంనాయుడు తదితరులు అక్కడికి చేరుకుని రైతులతో చర్చలు నిర్వహించారు. ఈ సందర్భంగా రైతులకు చెల్లించాల్సిన మొత్తాలను ఫ్యాక్టరీలు సత్వరం చెల్లింపుకు చర్యలు తీసుకోవాలని వారు కోరారు. ఈ సందర్భంగా ఒక కిలోమీటరు దూరం వరకు ట్రాఫిక్ స్తంభించడంతో చర్చల అనంతరం పోలీసులు ట్రాఫిక్ను క్రమబద్ధీకరించారు.

# కారుతో సహా 9 ఎర్రదుంగలు స్వాధీనం



యర్రావారిపాలెం, డిసెంబర్ 2, ప్రభాతవార్త:

మండలంలోని ఉస్తికాయలపెంట, యల్లమంద సమీప ప్రాంతాలనుండి ఎర్రచందనం దుంగలు తమిళనాడు రాష్ట్రానికి అక్రమ రవాణా చేస్తున్నారని సమాచారం అందడంతో తిరుపతి జిల్లా అటవీ శాఖాధికారి వి.సాయిబాబా ఆదేశాల మేరకు భాకరాపేట రేంజ్ అటవీ క్షేత్రాధికారి ఎన్.వెంకటరమణ సిబ్బందితో దాడిచేసి కారుతో సహా తొమ్మిది ఎర్రచందనం దుంగలు స్వాధీనం చేసుకున్నారు. సోమవారం రాత్రి సుమారు 10 గంటలకు అందిన సమాచారంతో అప్రమత్తమై భాకరాపేట రేంజ్ అటవీ క్షేత్రాధికారి ఎన్.వెంకటరమణ తన సిబ్బందితో భాకరాపేట- తలకోన రోడ్డులో తవ్వవాండ్లపల్లి అంజేయస్వామి గుడి దగ్గర వాహనాలను తనిఖీ చేస్తుండగా మంగళవారం తెల్లవారు జామున అనుమానిత కారు రావడం గమనించి ఆపగా కారును వదలి కొందరు వ్యక్తులు పారిపోయారు. కారులో పరిశీలించగా చెక్కబడిన 280 కిలోలు బరువున్న 9 ఎర్రచందనం దుంగలు గుర్తించారు. కారుతో సహా సుమారు 12 లక్షలు రూపాయల విలువైన తొమ్మిది ఎర్రచందనం దుంగలు స్వాధీనం చేసుకున్నారు. ఈ దాడిలో ఎఫ్.బి.ఓ లు వై. రాజేష్ కుమార్, ఎం.సదాశివయ్య, డ్రైవర్ హెచ్. శంకర్, ప్రొటెక్షన్ వాచర్లు పాల్గొన్నారు.

# తుమ్మచేనుపల్లిలో ఏనుగుల బీభత్సం



భాకరాపేట, డిసెంబర్ 2 ప్రభాత వార్త..

:ప్రభాతవార్త :చిన్నగొట్టిగల్లు మండలం, చిట్టెచర్ల పంచాయతీ తుమ్మచేనుపల్లి కిసమీపంలో సోమవారం రాత్రి ఏనుగులు పంటలపై దాడులు చేసాయి తుమ్మచేనుపల్లి కి చెందిన రైతులు చంద్రశేఖర్ రెడ్డి, శంకరయ్య, చలపతి రెడ్డి, సురేంద్ర రెడ్డి ల వరిపంట, కొబ్బరి చెట్లు, తొక్కి, నాశనం చేశాయని రైతులు లబోదిబో మంటున్నారు. ఈ సంవత్సరంలో చాలాసార్లు పంటలను నాశనం చేశాయని ఇప్పటికైనా ప్రభుత్వం తమను ఆదుకోవాలని వేడుకొంటున్నారు.

# వెటర్నరీ కళాశాలలో నూతన ఆవిష్కరణలపై జాతీయ సదస్సు..



..తిరుపతి విద్య, డిసెంబర్ 2 ప్రభాతవార్త..

తిరుపతి వెటర్నరీ కళాశాలలో డిసెంబర్ 4,5వ తేదీలలో పి.జి., డాక్టరల్, యూ.జి. ఫైనల్ ఇయర్ విద్యార్థులకు వెటర్నరీలో పరిశోధన, నూతన ఆవిష్కరణలు,పశువుల ఆరోగ్యం,ఉత్పాదన పై ప్రభావం అనే అంశం మీద రెండు రోజుల జాతీయ సమావేశం జరగబోతుంది.ఈ జాతీయ సమావేశం యొక్క ముఖ్య ఉద్దేశం విద్యార్థుల యొక్క ఆలోచనలు, వారి ఆవిష్కరణల ద్వారా పశువులలో వ్యాధులు తగ్గించి వాటి ద్వారా పాలు,మాంసం ఉత్పత్తులు పెంచి జాతీయ స్థూల ఉత్పత్తిని పెంచడం యొక్క ముఖ్య ఉద్దేశం. పశువైద్యులకు వారు చదువుకునే రోజుల లోనే వివిధ అంశాలపై అవగాహన కల్పించడానికి, వారి ఆలోచనలను ఇతరులతో చర్చించి మరింత మెరుగు పరుచుకోవడానికి ఈ సమావేశం ఎంతో ఉపయోగపడుతుంది. ఈ సమావేశంలో దాదాపు 120 మంది విద్యార్థి విద్యార్థినులు 8 రాష్ట్రాలనుండి పాల్గొని, వారి పరిశోధన పత్రాలను ఈ సమావేశంలో చర్చిస్తారు. ఈ జాతీయ సమావేశంలో మొత్తం 6 అంశాలపై చర్చించి ఉత్తమ ప్రతిభ కనపరిచిన విద్యార్థులకు అవార్డులను కూడా ఇవ్వడం జరుగుతుంది. సమావేశంలో ఎంతో అనుభవం వున్న డా డి.వి. ఆర్. ప్రకాష్ రావు, చైర్మన్, ప్రకాష్ ఫుడ్స్, ఫీడ్ మిల్, చెన్నై ముఖ్య అతిధిగా, డా జె.వి.రమణ, గౌరవ వైస్ ఛాన్సలర్, ఎస్.వి.వి.యు. విశిష్ట అతిథిగా, గౌరవ అతిథిధులుగా పరిశోధన విభాగములో అపార అనుభవమున్న డా పూసల సురేష్, ఆంకో సీక్ కంపెనీ చైర్మన్, డా శ్రీలత డైరెక్టర్ ఆఫ్ రీసెర్చ్,డా కిషోర్ ప్రయాగ, సీనియర్ డైరెక్టర్,(జీఓటిస్ కంపెనీ) ఆస్ట్రేలియా, న్యూజిలాండ్, గౌరవ అతిధులుగా పాల్గొననున్నారు.ఈ సమావేశములో డీన్ డా ఆర్.వి. సురేష్ కుమార్ అధ్యక్షతన జరగనుంది.

# పశుమాంసం అక్రమరవాణా

## ఒరిస్సాలో పట్టుబడ్డ కంటైనర్.. డ్రైవర్, క్లీనర్ అరెస్టు



పలమనేరు, డిసెంబర్ 2, ప్రభాతవార్త:

పలమనేరుకు చెందిన ఓ ప్రైవేటు డైరీ నుండి పాలు తరలించే కంటైనర్లో పశుమాంసం అక్రమంగా తరలిస్తుండగా నవంబర్ 30న ఒరిస్సాలోని జోద్పూర్ జిల్లా జ్ఞానాపూర్ వద్ద ఆ ప్రాంత పోలీసులు పట్టుకున్నారు. పలమనేరుకు చెందిన కంటైనర్ నంబర్ ఎపి 03 టిఎ 5555లో సుమారు 20 టన్నుల పశుమాంసం స్వాధీనం చేసుకోవడంతోపాటు పాటు కంటైనర్ను సీజ్చేసి డ్రైవర్, క్లీనర్ను అరెస్టు చేశారు. పలమనేరుకు చెందిన ప్రముఖ మైనార్టీ నాయకుడు వైసిసి అధికారంలో ఉన్నపుడు ఆ పార్టీ నాయకుడుగా అంచెలంచెలుగా ఎదిగాడు. 15 ఏళ్ళ క్రితం కేవలం ఒక లారీకి డ్రైవర్గా వున్న ఈ నాయకుడు ప్రస్తుతం 50 పైగా కంటైనర్లు, లారీలకు ఓనర్ అయ్యాడు. ఈ నేపథ్యంలో ఉన్న ఆస్తులు కాపాడుకోవడానికి తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రావడంతో ఆ పార్టీలో చేరాడు. తన పలుకుబడితో పలమనేరులో ఓ ప్రైవేటు పాల డైరీతో ఒప్పందం కుదుర్చుకొని ఒరిస్సాకు పాలు సరఫరా చేసేవాడు. ఐతే ఎంత కాలంగా జరుగుతుందో కానీ కంటైనర్లో పాలతో పాటు రహస్యంగా పశుమాంసం తరలించే వాడు. దీంతో అందిన సమాచారం మేరకు ఒరిస్సా పోలీసులు బరంపూర్ వద్ద నిఘావేసి కంటైనర్ స్వాధీనం చేసుకున్నారు. కంటైనర్ను తనిఖీ చేయగా పాల ప్యాకెట్లతో పాటు పశుమాంసం బయటపడింది. విషయం తెలుసుకున్న పలమనేరు బిజెపి నాయకులు గోసంరక్షణ సమితి నాయకులు పాలడైరీ వద్ద సోమవారం ధర్నా చేశారు. డైరీ యాజమాన్యంపై కూడా కేసు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. ఈ మేరకు పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఐతే డైరీ యాజమాన్యం పశుమాంసం అక్రమరవాణాతో తమకు సంబంధంలేదని వివరణ అచ్చారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# గూడూరును జిల్లా అయినా చేయండి నెల్లూరులోనైనా కలపండి

## ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్తాం : మంత్రి హామీ



గూడూరు, డిసెంబర్ 2, ప్రభాతవార్త

గూడూరు జేఏసీ నాయకులు మంగళవారం తిరుపతి కలెక్టర్ కార్యాలయంలో రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ను కలిశారు. గూడూరును జిల్లా చేయండి లేనిపక్షంలో నెల్లూరు జిల్లాలో విలీనం చేయాలని మంత్రికి వినతిపత్రం సమర్పించారు. దీనికి స్పందించిన మంత్రి గూడూరు నియోజకవర్గ ప్రజల ఇబ్బందులను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్తామన్నారు. ఈ సందర్భంగా గూడూరు జిల్లా సాధన సమితి జేఏసీ కన్వీనర్ దశరథ రామిరెడ్డి మాట్లాడుతూ తిరుపతి జిల్లా పర్యటనకు మంత్రి వస్తున్నట్లు తెలుసుకుని జిల్లా కలెక్టర్ కార్యాలయంలో మంత్రికి గూడూరును తిరుపతిలో కలపడం వలన సాధారణ ప్రజలు, ఉద్యోగులు పడుతున్న ఇబ్బందులను ఆయన దృష్టికి తీసుకెళ్లామన్నారు. దీనికి మంత్రి సానుకూలంగా స్పందించి సమస్య ముఖ్యమంత్రి దృష్టికి తీసుకు వెళ్తానని హామీ ఇచ్చారన్నారు. మంత్రికి జేఏసీ తరపున కృతజ్ఞతలు తెలిపారు. మంత్రి పాల్గొనే సమావేశానికి గూడూరు ఎమ్మెల్యే హాజరయ్యారు. జేఏసీ నాయకులు ఎమ్మెల్యే డాక్టర్ సునీల్ కుమార్ ను కలిశారు. అలాగే ఎమ్మెల్సీ బల్లి కళ్యాణ్ చక్రవర్తిని కూడా కలిశారు. అంతకుముందు కలెక్టర్ కార్యాలయం వద్ద జేఏసీ నాయకులు గూడూరును జిల్లా చేయాలి కానిపక్షంలో నెల్లూరులో కలపాలి అంటూ నినాదాలు చేశారు. జేఏసీ నాయకులు సీహెచ్ ప్రభాకర్, పవన్ కుమార్, శ్రీకాంత్ రెడ్డి, మనోహర్ రెడ్డి, మయూరి శ్యామ్ యాదవ్, చిరంజీవి, శంకర్ రెడ్డి, రాఘవ రెడ్డి, నిరంజన్ రెడ్డి, సీవీఆర్. కుమార్, వెంకటేశ్వర్లు, శశి కుమార్, నాగేశ్వరావు, శివకుమార్ రెడ్డి, జమాలుల్లా, సునీల్, సచిన్ తదితరులు పాల్గొన్నారు.

# బత్తినయ్య కొండకు వెళ్ళిన భక్తులు దారి తప్పారు

శ్రీకాళహస్తిరూరల్,డిసెంబర్ 2 ప్రభాతవార్త

శ్రీకాళహస్తికి సుమారు 20 కిలో మీటర్ల దూరంలో బత్తినయ్య కోనకు నియోజకవర్గంలోని మండలాల్లోంచి భక్తులు ప్రతి సోమవారం రాత్రి అక్కడకు వెళ్లి బస చేసే వారు. ఈ స్వామి మహిమలను గుర్తించి సినీ నటుడు మోహన్బాబు మెట్లు నిర్మించారు. అడవిలో వెలసిన స్వామి ఆలయానికి శ్రీకాళహస్తి పట్టణంలోని కొండమిట్టకు చెందిన 22 మంది భక్తులు మొక్కులు తీర్చుకొనుటకు చేరుకున్నారు. అయితే మంగళవారం ఉదయం తిరుగుపయనమయ్యారు.ఎడతెరపిలేని వానతో ముసలిపేడు బత్తినయ్యకాలనీ మధ్యలో పంబవాగు ఉంది. వర్షాకాలంలో ఈ వాగు ఉద్ధతంగా ప్రవహిస్తుంది.కొండకొనల్లోని నీరు కాలువ ద్వారా స్వర్ణముఖి నదిలో కలుస్తుంది.

రాత్రి బస: తిరుగుపయనంలో అధికారులకు ముచ్చెమటలు

భక్తి భావంతో సోమవారం రాత్రి కొండపై వెళ్ళిన భక్తులు మంగళవారం ఉదయం తిరుగువ

## అధికారులు దరి చేర్చారు





కాలువ దాటిస్తున్న దృశ్యం,కాలువ వద్ద ఉన్న అధికారులు

అయితే పంబ కాలువ ఉధృతంగా పొంగి పొర్లుతుం డటంతో కాలువ దాటలేక దారి తప్పారు. ఈ సంఘటన చరవాణి ద్వారా చక్కర్లు కొట్టింది. దావానలంలా వ్యాపించింది. రాజకీయ పక్షాలు పోలోమని స్పందిం చాయి. మంత్రి సమావేశంలో ఉన్న శాసనసభ్యుడు బొజ్జల వెంకటసుధీర్రెడ్డి మండల అధికారులకు దిశ దేశ నిర్దేశం చేసారు. మండల తహశీల్దార్,భార్గవి, ఎంపిడిఓ సౌభాగ్యంలు ఎడతెరపిలేని వాన కురుస్తున్నా ఖాతరు చేయక సంఘ టనా స్థలానికి చేరుకున్నారు. కాలువ దాటడానికి జెసిలు యంత్రాలు ఏర్పాటు చేసారు. ఉదయం నుంచి సాయంత్రం వరకు ప్రయత్నించగా సాయంత్రానికి వారెక్కడున్నాయో గుర్తించారు. ఓ వైపు చీకటి పడుతున్నా అధికారులు ఫ్లడ్లైట్లు ఏర్పాటు చేసారు. అయితే 22 మంది సురక్షితంగా ఉన్నారని గుర్తించారు. వారికి ఎప్పటికప్పుడు అప్రమత్తం చేస్తూ కాలువ దాటించటానికి గజ ఈతగాళ్ళను ఏర్పా టు చేసారు. అలాగే ఈ ప్రాంతాలతో బాగా పరిచయమున్న గిరిజనులను పం పారు. వారిలో కొందరు మోసుకుంటూ కాలువ దాటించారు. మరి కొందరు వృ ద్ధుల కోసం డోలీలు ఏర్పాటు చేసారు.ఓ వైపు వర్షం మరో వైపు జిల్లా అధికారులు ఎప్పటికప్పుడు మండల అధికారులకు ఆదేశాలు. ఎట్టకేలకు శ్రీకాళహస్తి వారిని సురక్షితంగా చేర్చ టంలో తహశీల్దార్,భార్గవి,ఎంపిడిఓ సౌభాగ్యంలో చొరవ సర్వత్రా ప్రశంసలందుకుంది.

## ఎఐఎంఎస్ఆర్‌లో బోధనా నైపుణ్యాల శిక్షణ



**చిత్తూరుహెల్త్, డిసెంబర్ 2 ప్రభాతవార్త:** అపోలో ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ అండ్ రీసెర్చ్‌లో మెడికల్ ఎడ్యుకేషన్ యూనిట్ ఆధ్వర్యంలో మంగళవారం మూడు రోజుల బేసిక్ కోర్సు శిక్షణను ఎఐఎంఎస్ఆర్ డీన్ డాక్టర్ అల్ఫ్రెడ్ జె.అగస్టీన్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడు తూ నాణ్యమైన వైద్య విద్యకు సమర్థవంతమైన బోధనా నైపుణ్యాలు అత్యంత కీలకమన్నారు. ప్రస్తుత మెడికల్ కరికులం ఇంప్లిమెంటేషన్, బోధనా విధానాల మెరుగుదల, విద్యార్థుల్లో కాన్సెప్ట్ క్లారిటీ పెంపు ఇవన్నీ బిసిఎంఇ ద్వారా బలోపేతం అవుతాయన్నారు. ప్రతి మెడికల్ టీచర్ ఈ కార్యక్రమంను సద్వినియోగం చేసుకోవాలన్నారు. వేలూరు సిఎంసి ఆసుపత్రి నుండి పరిశీలకులుగా వచ్చిన ప్రొఫెసర్ డాక్టర్ రమ్య మాట్లాడుతూ ప్రస్తుత బోధనా విధానాల్లో పలు మార్పులు చోటుచేసుకుంటున్నాయని, ప్రతి టీచర్‌కు బోధనా శైలిలో తేడాలు వున్నా విద్యార్థులు అర్థం చేసుకునే సామర్థ్యాన్ని పెంపొందించడంలో బిసిఎంఇ ఉపయోగపడుతుందన్నారు. ఈ అసోసియేట్ డీన్ డాక్టర్ రమ్యారామకృష్ణన్, ప్రొఫెసర్లు, అధ్యాపకులు, ఎంఇయు సభ్యులు పాల్గొన్నారు.

## ఘనంగా ఫిజియోథెరపీ గ్రాడ్యుయేషన్ డే



**చిత్తూరు, డిసెంబర్ 2 ప్రభాతవార్త:** చిత్తూరు అపోలో ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ అండ్ రీసెర్చ్ పరిధిలోని కాలేజ్ ఆఫ్ ఫిజియోథెరపీ మంగళవారం నిర్వహించిన 2020 బ్యాచ్ గ్రాడ్యుయేషన్ డే ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా హాజరైన వైస్ చాన్సలర్ ప్రొఫెసర్ డాక్టర్ హెచ్.వినోద్‌భట్ మాట్లాడుతూ ఫిజియోథెరపీ పుట్టుక నుండి జీవనాంతం వరకు ప్రతి దశలో కీలక పాత్ర పోషించే గొప్ప వైద్యరంగం అన్నారు. ప్రపంచ వ్యాప్యంగా ఫిజియోథెరపిస్టులకు విస్తృతంగా అవకాశాలు పెరుగుతున్నాయన్నారు.ప్రిన్సిపల్ డాక్టర్ కిరణ్ మాట్లాడుతూ ప్లేస్‌మెంట్లలోను కాలేజీ నిరంతర పురోగతిని కొనసాగిస్తోందన్నారు. ఈ కార్యక్రమంలో యూనివర్సిటీ డీన్ డాక్టర్ అల్ఫ్రెడ్ జె.ఆగస్టీన్, రిజిస్ట్రార్ ప్రొఫెసర్ డాక్టర్ పోతురాజు, అసోసియేట్ డీన్ డాక్టర్ రమ్యా రామకృష్ణన్,స్కూల్‌ఆఫ్‌హెల్త్‌సైన్సెస్‌డీన్‌ప్రొఫెసర్‌డాక్టర్‌కె.బాస్కర్‌రెడ్డిలు గ్రాడ్యుయేట్లను అభినందించారు.

## 86మందికి రూ.68.60లక్షల సిఎంఆర్ఎఫ్ చెక్కులు



**కుప్పం, డిసెంబర్ 2 ప్రభాతవార్త** కుప్పం నియోజకవర్గంలో వివిధ అనారోగ్య సమస్యలతోబాధ పడుతున్న 86మందికి ముఖ్యమంత్రి సహాయ నిధి (సిఎంఆర్ఎఫ్) కింద మంజూరైన 68.60లక్షల చెక్కులను స్థానిక ఎన్టీఆర్ భవన్‌లో మంగళవారం సాయంత్రం ప్రభుత్వ విప్ డా॥ కంచర్ల శ్రీకాంత్ లబ్దిదారులకు పంపిణీ చేశారు. రాష్ట్రంలో మరే నియోజకవర్గంలో కూడా ఇలా సిఎంఆర్ఎఫ్ చెక్కులు మంజూరు కావడం లేదని ఇది కుప్పం ప్రజలపై సిఎం చంద్రబాబుకు ఉన్న ప్రేమాభిమానాలే ఇందుకు కారణమన్నారు. త్వరగా అందరూ ఆరోగ్యంగా కోలుకోవాలని ఆకాంక్షించారు. ఈసందర్భంగా లబ్దిదారులు సిఎం చంద్రబాబుకు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో పికెఎం ఉడా ఛైర్మన్ డా॥బిఆర్ సురేష్ బాబు,టిటిడి డైరెక్టర్ శాంతారాం, కడ సభ్యుడు రాజ్‌కుమార్, ఏరియా ఆస్పత్రి వైస్ ఛైర్మన్ భాగ్యలక్ష్మి త్రిలోక్, మున్సిపల్ అధ్యక్షుడు కాణిపాకం వెంకటేష్, టిడిపి మండల అధ్యక్షుడు రాజగోపాల్,స్థానిక నేతలు పాల్గొన్నారు.

## రూ.20లక్షలతో యానాది కాలనీలో సిసి రోడ్డు



**కుప్ప ం,డిసెంబర్ 2 ప్రభాతవార్త** సిఎం చంద్రబాబు నాయుడు ఆదేశాలతో మండలంలోని సదుమూరు పంచాయతీయానాది కాలనీలో సుమారు 20లక్షల అంచనా వ్యయ ంతో నూతన సిసి రోడ్డు నిర్మాణంకు ప్రభుత్వ విప్, కడ పిఎసి ఛైర్మన్ డా॥ కంచర్ల శ్రీకాంత్ భూమిపూజ చేశారు. కార్యక్రమంలో ఆర్టీసీ వైస్‌ఛైర్మన్ పిఎస్ మునిరత్నం, ఎపిఐఐసి డైరెక్టర్ ప్రేమ్‌కుమార్, టిటిడి డైరెక్టర్ వైద్యం శాంతారాం, టిడిపి మండల అధ్యక్షుడు రాజగోపాల్, కడ సభ్యుడు రామచంద్ర, మాజీ ఎంపిపి సాంబశివ ం, యువనేత సికె విజయ్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రమాదవశాత్తు కాలువలో పడి మహిళ మృతి

**శాంతిపురం, డిసెంబర్ 2 ప్రభాతవార్త** పశువులు మేపేందుకు వెళ్లిన ఓ మహిళ ప్రమాదవశాత్తు కాలుజారి హంద్రీ–నీవా కాలువలో పడి మృతి చెందిన సంఘటన మంగళవారం వెలుగుచూసింది. స్థానికులు తెలిపిన మేరకు వివరాలిలా.. మండలంలోని మఠం పంచాయతీ సంతూరుకు చెందిన ఆనందప్ప భార్య గంగమ్మ (41)పశువులు మేపేందుకై వెళ్లింది. అయితే హంద్రీ–నీవా కాలువ వద్ద ప్రమాదవశాత్తు కాలు జారి కాల్వలో పడిపోయి మృతి చెందిందన్నారు. మృతురాలికి ఇద్దరు పిల్లలు సంతాన ం. గంగమ్మ మృతితో గ్రామంలో విషాద ఛాయలు అలుముకునా ్నయి.

## శెట్టిపల్లిలో ఉచిత వైద్య శిబిరం



**గుడుపల్లె, డిసెంబర్ 2 ప్రభాతవార్త** కుప్పం లయన్స్ క్లబ్ అధ్వర్యంలో కుప్పం కెసి హాస్పిటల్ వారిచే శెట్టిపల్లిలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఈసందర్భంగా జడ్పీ హైస్కూల్ విద్యార్థులకు వైద్య పరీక్షలు నిర్వహించి మందులు, మాత్రలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో లయన్స్‌క్లబ్ సలహాదారు మహేష్, ప్రిన్సిపాల్ నారాయణమూర్తి, ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ ప్రదీప్‌కుమార్, లయన్స్‌క్లబ్ బృందం పిజి సెల్వం, జయరాంనాయుడు, డా॥బిందు వరప్రసాద్, సర్పంచ్ ఎల్లప్ప, ప్రశాంత్, హెచ్ఎం రమణప్ప, అధ్యాపకులు పాల్గొన్నారు.

## ఐదు ఏనుగులు కర్ణాటకలోకి.. ఓ ఏనుగు ఇక్కడే

**కుప్పం, డిసెంబర్ 2 ప్రభాతవార్త** తమిళనాడు అటవీ ప్రాంతం నుంచి వచ్చి గుడుపల్లె మండలం పెద్దపర్తి కుంట అటవీ ప్రాంతంలో మకాం పెట్టిన ఐదు ఏనుగుల గుంపును అటవీ అధికారులు దారి మళ్లించి కర్ణాటక అటవీ ప్రాంతం వైపు తరిమేశారు. అయితే ఓ ఏనుగు మాత్రం ఇంకా పెద్దపర్తి కుంట అటవీ ప్రాంతంలోనేసంచరిస్తోందనిఎఫ్ఆర్వోజయశ ంకర్‌తెలిపారు.ప్రజలు, రైతులు అప్రమత్తంగా ఉండాలని కోరారు.

## శివయ్య సేవలో ప్రద్యుమ్న పూజలు



**శ్రీకాళహస్తి,డిసెంబర్ 2 ప్రభాతవార్త** రాష్ట్ర ముఖ్యమంత్రి నారాచంద్రబాబు నాయుడు ప్రత్యేక కార్యదర్శి ప్రద్యుమ్న కుటుంబసభ్యులతో పూజలు జరుపుకున్నారు. వారికి ఆలయ దక్షిణ గోపురం వద్ద ఆలయ ఇఒ డి.బాపిరెడ్డి సారథ్యంలో ఘనస్వాగతం పలికారు.గతంలో జిల్లా కలెక్టర్‌గా పని చేసిన ప్రద్యుమ్న ఆలయ మాస్టర్ ప్లాన్ అమలుకు సంబంధించి భూ సేకరణలో కీలకంగా వ్యవహరించారు. ఆలయానికి వచ్చిన ప్రద్యుమ్న ఇఒ బాపిరెడ్డితో అలయాభివృద్ధికి సంబంధించి వాకబు చేసినట్లు సమాచారం. ప్రత్యేక రాహుకేతుదోష నివారణ టిక్కెట్లు కొనుగోలు చేసి పూజలు జరిపించుకున్నారు. తరువాత స్వామి అమ్మవార్ల అంతరాలయ దర్శనం చేసుకుని మృత్యుంజయ స్వామి ఆలయం వద్ద వేదపండితులతో ప్రత్యేకాశీర్వచనాలు అందించారు. స్వామి అమ్మవార్ల చిత్రపటాలను ఇఒ బాపిరెడ్డి అందించారు.స్వాగతం చెప్పిన వారిలో శ్రీకాళహస్తి మండల తహశీల్దార్ జనార్థన్‌రాజు, ప్రోటోకాల్ ఎఇఒ మోహన్, ఎపిఆర్‌ఓ రవి తదితరులు ఉన్నారు.

## నేడు చొక్కాణి ఉత్సవం



**శ్రీకాళహస్తి,డిసెంబర్ 2 ప్రభాతవార్త** శ్రీకాళహస్తీశ్వరాలయంలో నిర్వహించే ప్రధాన ఉత్సవాల్లో తమిళనాటి కార్తీక దీపోత్సవం( చొక్కాణి ఉత్సవం) నిర్వహించుటకు ఆర్చకులు నిర్ణయించినట్లు ఆలయ ఇఒ డి.బాపిరెడ్డి మంగళవారం తెలిపారు. శ్రీకాళహస్తీశ్వరాలయంలో తమిళం,ఆంధ్ర సంస్కృతి, సంప్రదాయాలకు అవకాశ ఉంది.ఈ నేపద్యంలో చొక్కాని ఉత్సవం ఎంతో ప్రదానమైంది. ఈ నేపథ్యంలో మంగళవారం రాత్రి ఆలయంలో బాల దీపం(భరణి) వెలిగించినట్లు వివరించారు. ఈ దీపంతో బుధవారం రాత్రి వెలిగించేచొక్కాణిని నిర్వహిస్తామన్నారు. అంటే శివయ్యను అగ్నితో ఆరాధించటం అనేది ప్రసిద్ది చెందింది.

## బాధితులను ఆదుకోండి: సంఘటనా స్థలానికి వెళ్లిన కాంగ్రెస్



**శ్రీకాళహస్తి,డిసెంబర్ 2 ప్రభాతవార్త** శ్రీకాళహస్తికి కొండమిట్టకు చెందిన 22 మంది బత్తినయ్యకోనకు వెళ్ళి దారి తప్పిన సంఘటనను తెలుసుకున్న శ్రీకాళహస్తి నియోజకవర్గ కాంగ్రెస్ ఇన్‌చార్జి తలపా దామోదర్‌రెడ్డి వారి సహచరులు ముసలిపేడు గ్రామానికి సమీపంలోని పంబ కాలువ వద్దకు చేరుకున్నారు. మంగళవారం మధ్యాహ్నం నుంచి కాలువ వద్ద గ్రామస్తులకు సహాయరించారు.ఈ సందర్భంగా మండల అధికారులకు సహకరించారు.ఆయన ఎంఆర్‌ఓ భార్గవి, ఎంపిడిఓ సౌభాగ్యంలతో చర్చించారు.బాధితులను సురక్షితంగా చేర్చుటకు తమ వంతు సహకారం అందించారు. దామోదర్‌రెడ్డితో పాటు మండల పార్టీ అధ్యక్షుడు సురేంద్రరెడ్డి ఆంటోని, అరుణ్, అజిత్ తదితరులు పాల్గొన్నారు.

## ఇద్దరు గంజాయి విక్రేతలు అరెస్టు

**పలమనేరు, డిసెంబర్ 2, ప్రభాతవార్త:** జిల్లా ఎస్పీ తుషార్‌దూడీ ఆదేశాల మేరకు పలమనేరు డిఎస్పీ దేగల ప్రభాకర్ సూచనలతో పలమనేరు పోలీసులు మంగళవారం ఇద్దరిని అరెస్టు చేసిరూ.31.500 విలువైన 2 కేజీల గంజాయి స్వాధీనం చేసుకున్నట్లు పలమనేరు రూరల్ సిఐ పరశురాముడు తెలిపారు. పెద్దపంజాణి మండలం రామాపురం సమీపంలో పెద్దపంజాణి తహసీల్దార్ హనుమంతు, పిఎస్ఐ మారెప్పతో కలిసి నిందితులను అరెస్టు చేశారు. శంకర్రాయలపేటకు చెందిన షేక్‌మస్తాన్ (57), భగత్‌సింగ్ కాలనీకి చెందిన ఎ.శ్యామల (30) రహస్యంగా విజయవాడ రైల్వే స్టేషన్ వద్ద గుర్తు తెలియని వ్యక్తుల నుండి గంజాయి తెచ్చి చుట్టుపక్కల అధిక ధరలకు విక్రయించే వారని తెలిపారు. నిందితులను అరెస్టుచేసి కోర్టులో హాజరుపరచి కేసు దర్యాప్తు చేస్తున్నట్లు సిఐ తెలిపారు.

## పేదలకు సొంతింటి కల్పనే సిఎం చంద్రబాబు ధ్యేయం

– ప్రభుత్వ విప్‌డా॥కంచర్ల శ్రీకాంత్ – లబ్దిదారులకు ఇళ్ల పట్టాలు పంపిణీ !!



**కుప్పం, డిసెంబర్ 2 ప్రభాతవార్త** పేదలకు సొంతింటి కల సాకారం చేయడమే సిఎం చంద్రబాబు నాయుడు ధ్యేయమని ప్రభుత్వవిప్, కడ పిఎసి ఛైర్మన్ డా॥ కంచర్ల శ్రీకాంత్ పేర్కొన్నారు.మంగళవారం మండలంలోని మల్లానూరు, మొట్లచేను గ్రామాల్లో అర్హులకు చంద్రన్న హౌసింగ్ పట్టాలు పంపిణీ చేశారు. ఈసందర్బంగా ఆయన మాట్లాడుతూ ప్రతి పేదవాడికి సొంత ఇల్లు ఉండాలనే ఆశయంతో ఎన్డీయేప్రభుత్వం పిఎంఎవై2.0 పథకం తెచ్చిందన్నారు. ఇళ్ల నిర్మాణాలకు గ్రామాల్లో 2.50లక్షల సాయం ప్రభుత్వాలు అందిస్తాయన్నారు. ఇంకా అర్హులు ఎవరైనా ఉంటే గ్రామ సచివాలయాల్లో తమ వివరాలు నమోదు చేసుకోవాలని సూచించారు. గత ప్రభుత్వంలో జగనన్న కాలనీల పేరిట పేదలకు సెంటు స్థలాన్ని మాత్రం ఇచ్చారని తమ ప్రభుత్వం 2–3సెంట్ల స్థలం కేటాయిస్తుందన్నారు. అనంతరం స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో భాగంగా సిఎం చంద్రబాబునాయుడు ఆదేశాలతో గ్రామ పంచాయతీలకు 19 ఇ –ఆటోలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఆర్టీసీ వైస్‌ఛైర్మన్ పిఎస్ మునిరత్నం, ఎపిఐఐసిడైరెక్టర్ ప్రేమ్‌కుమార్, టిటిడి డైరెక్టర్ వైద్యం శాంతారాం, టిడిపి మండల అధ్యక్షుడు రాజగోపాల్, మాజీ ఎంపిపి సాంబశివం, కడ సభ్యుడు రామచంద్ర, కార్పోరేషన్ డైరెక్టర్ మణి, నేతలు విభూషణ్, ప్రకాష్, మోహన్ తదితరులు పాల్గొన్నారు.

## వివాహిత ఆత్మహత్య



**కుప్పం, డిసెంబర్ 2 ప్రభాతవార్త** ఓ వివాహిత ఆత్మహత్య చేసుకున్న సంఘటన స్థానిక సోమయ్య వీధిలో వెలుగు చూసింది. పోలీసులు, స్థానికులు తెలిపిన మేరకు వివరాలిలా.. కుప్పం ఆర్టీసీడిపోలో పనిచేస్తున్న యువరాజ్, గాయత్రి (37) భార్యభర్తలు. గాయత్రి స్థానికంగా ఉన్న ఓ ప్రైవేట్‌స్కూల్‌లో ఉపాధ్యాయురాలిగా పనిచేసేది. ఏం జరిగిందో తెలియదు గానీ మంగళవారం ఇంట్లోనే ఉరేసుకుని ఆత్మహత్య చేసుకున్నట్లు చెప్పారు. కాగా నా చావుకు ఎవరూ బాధ్యులు కాదని, ఐయామ్ సారీ శశాంక్, ఐయామ్ వెరీసారీ మైడియర్ ఫ్యామిలీ మెంబర్స్ అంటూ రాసిపెట్టినట్లు తెలిపారు. పోలీసులు మృతదేహాన్ని పంచనామాకు తరలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. గాయత్రి ఆత్మహత్యకు గల కారణాలు దర్యాప్తులో తేలాల్సి ఉంది.

## ఎమ్మెల్సీ డా॥ కంచర్లచే ఇ-ఆటోలు పంపిణీ



**కుప్పం, డిసెంబర్ 2 ప్రభాతవార్త** సిఎం చంద్రబాబు నాయుడు ఆదేశాలతో కుప్పం నియోజకవర్గంలోని అన్నిపంచాయతీలకు ఇ –ఆటోలు పంపిణీ చేస్తున్నారు. మంగళవారం మండలంలోని మల్లానూరులో 19 గ్రామ పంచాయతీలకు సంబంధించి ఇ –ఆటోలను పంపిణీ చేశారు. కోయంబత్తూరుకు చెందిన ఇ –రాయిస్ సంస్థ ఈ ఆటోలను ఉత్పత్తి చేసింది. ఇప్పటికే కుప్పం మున్సిపాలిటీలో ఈ ఆటోలను తడి,పొడి చెత్త సేకరణ విజయవంతంగా చేపడుతున్నారు. కార్యక్రమాల్లో ఆర్టీసీ వైస్‌ఛైర్మన్ పిఎస్ మునిరత్నం, ఎపిఐఐసి డైరెక్టర్ ప్రేమ్‌కుమార్, టిటిడి డైరెక్టర్ వైద్యం శాంతారాం, టిడిపి మండల అధ్యక్షుడు రాజగోపాల్ తదితరులు పాల్గొన్నారు.

## స్వచ్ఛ గ్రామాలు చేయడమే సిఎం లక్ష్యం



**శాంతిపురం, డిసెంబర్ 2 ప్రభాతవార్త** కుప్పం ప్రాంతంలోని అన్ని గ్రామాలను స్వచ్ఛ గ్రామాలు చేయడమే సిఎం చంద్రబాబునాయుడు లక్ష్యం అని ఇందుకు ప్రజలుకూడా సహకరించాలని ప్రభుత్వ విప్ డా॥ కంచర్ల శ్రీకాంత్ పేర్కొన్నారు. మంగళవారం మండలంలోని 23 గ్రామ పంచాయతీలకు 23 ఇ –ఆటోలు పంపిణీ చేశారు. ఈసందర్బంగా ఆయన మాట్లాడుతూ ఇ –ఆటోలకు 80.5లక్షలు ఖర్చు చేసినట్లు చెప్పారు. అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో పనిచేసి స్వచ్ఛగ్రామాల సాధనకు కృషి చేయాలన్నారు. ప్రజాప్రతినిధులు కుర్చీల కోసం గొడవ పడకుండా ప్రజా సమస్యల పరిష్కారంలో ముందుండాలన్నారు. కడ పి.డి.వికాస్ మర్మత్ మాట్లాడుతూ జనవరిలో రాయితీతో ఇ – సైకిళ్లను అందించడం జరుగుతుందని ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో టిటిడి డైరెక్టర్ వైద్యం శాంతారాం, టిడిపి మండల అధ్యక్షుడు ఉదయ్‌కుమార్, కార్మిక బోర్డు మె ంబర్ విశ్వనాథనాయుడు, సర్పంచ్‌జనార్ధనరెడ్డి, పిఎసిఎస్‌ఛైర్మన్ గోపాల్, నేతలు రమేష్, బాలు, సుగుణమ్మ, చంద్రకళ,అనసూయ, ఎంపిడిఓ పిఆర్ కుమార్, తహశీల్దార్ ప్రకాష్‌బాబు, కార్యదర్శులు పాల్గొన్నారు.

## తిరుపతి నారాయణాద్రిలో పెన్షన్ నగదు అందజేత



**రామకుప్పం, డిసెంబర్ 2 ప్రభాతవార్త** మండలంలోని రెడ్డివారిపల్లికి చెందిన సాలమ్మ అనారోగ్యంతో తిరుపతి ఆస్టర్ నారాయణాద్రి ఆస్ప త్రిలో చికిత్స పొందుతోంది. విషయం తెలుసుకున్న తెదేపా నేతలు సచివాలయ ఉద్యోగులతో కలసి మంగళవారం ఆమెకు తిరుపతిలోని నారాయణాద్రి ఆస్పత్రిలో పెన్షన్ నగదు అందించారు.నేతలు కృష్ణప్ప, వాసు, అప్పోజి, బాలచంద్రనాయుడు, పార్థసారథి పాల్గొన్నారు.

## స్వచ్ఛకుప్పం సాధనకు అందరూ కృషి చేయాలి



**రామకుప్పం, డిసెంబర్ 2 ప్రభాతవార్త** సిఎం చంద్రబాబునాయుడు ఆదేశాలతో స్వచ్ఛకుప్పం సాధనకు అందరూ కృషి చేయాలని పికెఎం ఉడా ఛైర్మన్ డా॥ బిఆర్ సురేష్‌బాబు కోరారు. మంగళవారం మండల కార్యాలయం వద్ద పంచాయతీలకు 22 ఇ –ఆటోలు పంపిణీ చేశారు. ఈసందర్బంగా ఆయన మాట్లాడుతూ 75లక్షల విలువ గల 22 ఇ –ఆటోలను పంచాయతీలకు అందిస్తున్నట్లు చెప్పారు. పంచాయతీ సిబ్బందికి నేరుగా తడి,పొడి చెత్తను అందించాలన్నారు. కార్యక్రమంలో నేతలు మునస్వామి, వెంకటరమణ, ఆనందరెడ్డి, ఆంజనేయరెడ్డి, కామరాజు నాయక్, నరసింహులు,కన్నన్,హరీష్,రామూర్తి,చలపతి, చిన్నికృష్ణ, రఫీ, ఆదిల్, అమర్ తదితరులు పాల్గొన్నారు.

## త్రుటిలో తప్పిన ఘోరప్రమాదం

– సిగ్నల్ లైట్లు, సూచిక బోర్డులు లేక ప్రమాదాలకు నిలయంగా మారిన గుడిపాల



**గుడిపాల, డిసెంబర్ 2 ప్రభాతవార్త:** చిత్తూరు–వేలూరు జాతీయ రహదారిలో మండల కేంద్రం గుడిపాల వద్ద సోమవారం అర్ధరాత్రి త్రుటిలో మరో ఘోర రోడ్డు ప్రమాదం తప్పింది. సోమవారం అర్ధరాత్రి వేలూరు వైపు నుండి చిత్తూరు వైపుకు వస్తున్న ఎపిఎస్ఆర్టీసీ బస్సు చిత్తూరు నుండి చిత్తపార గ్రామం వైపుకు తిరుగుతున్న ఓ ఆటోను గుడిపాల క్రాస్–చిత్తపార రోడ్డు వద్ద ఢీకొంది. ఈ ఘటనలో ఆటో డ్రైవర్‌కు తీవ్ర ప్రమాదం జరుగడంతో అతనిని చికిత్స నిమిత్తం చిత్తూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. గత 15 రోజులుగా ఇదే ప్రదేశంలో నాలుగు రోడ్డు ప్రమాదాలు చోటు చేసుకుని ఈ ప్రమాదాల్లో ఇద్దరు దుర్మరణం చెందడంతో స్థానికులు తీవ్ర ఆందోళనను గురిచేస్తోంది. జాతీయ రహదారిపై సిగ్నల్ లైట్లు, హెచ్చరిక బోర్డులు లేకపోవడంతో పాటు రోడ్డుకు ఇరువైపులా వుండే బ్యానర్లు, ఫెక్లీలు వాహనదారుల దృష్టిని మళ్ళిస్తున్నాయి. అలాగే సర్వీసు రోడ్డు లేకపోవడంతో ప్రమాదాలకు మూలకారణంగా నిలుస్తోంది. సంబంధిత హైవే అధికారులు ఈ సమస్యలను పరిష్కరించడంలో నిర్లక్ష్యం వహిస్తున్నారు. సత్వరం ఈ ప్రాంతంలో సిగ్నల్ లైట్లు, హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయాల్సిన అవసరం ఎంతైనా వుంది.

## అప్పయ్యస్వామికి అంబళపూజ



**బంగారుపాళ్యం, డిసెంబర్ 2 ప్రభాతవార్త:** బంగారుపాళ్యం రాజా వీధిలో వెలసిన గ్రామ దేవత ముత్యాలమ్మ ఆలయ ఆవరణలో సోమవారం రాత్రి అయ్యప్ప భక్తులు అంబళపూజ ఘనంగా నిర్వహించారు. వివిధ పుష్పాలు, విద్యుత్ దీపాలతో ఆంబళాలను గురుస్వామి సుధీర్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు. అప్పయ్య స్వామి, సుబ్రమణ్యంస్వామి, వినాయకస్వామి, పరమశివులకు ప్రత్యేకంగా అంబళాలు ఏర్పాటు చేసి పూజలు నిర్వహించారు. అనంతరం అయ్యప్పస్వామి విగ్రహానికి పాలాభిషేకం నిర్వహించి పడిపూజ కార్యక్రమం చేపట్టారు. ఈ అయ్యప్ప అంబళపూజను గిరిబాబు నిర్వహించారు. ఇందులో స్వాములు రమేష్, లోకేష్, కిషోర్, బాలా, నాని తదితరులు పాల్గొన్నారు. అయ్యప్ప భక్తులకు స్వామివారి తీర్థ ప్రసాదాలను అందజేశారు. అనంతరం అయ్యప్పస్వామి దీక్ష చేపట్టిన స్వాములకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.

# చిత్తూరు డివిజన్

చిత్తూరు, గంగాధరనెల్లూరు, పూతలపట్టు, పలమనేరు, కుప్పం

## ప్రమాదంలో వున్న గర్భిణులపై ప్రత్యేక శ్రద్ధ : జార్జి



**చౌడేపల్లి, డిసెంబర్ 2 ప్రభాతవార్త** ప్రమాదకర పరిస్థితుల్లో వున్న గర్భిణులపై ప్రత్యేక శ్రద్ధ చూపుతున్నట్లు ఆరోగ్యశాఖ జిల్లా గణాంకాధికారి జార్జి అన్నారు. మండలంలోని 29.ఎ.చింతమాకులపల్లి, కాగతి, గడ్డంవారిపల్లి పంచాయతీ కేంద్రాల్లోని ఆరోగ్య కేంద్రాల్లో ఆయన పలు రికార్డులను తనిఖీ చేసారు. గ్రామీణ ప్రాంత గర్భవతులకు రక్తహీనత సమస్యలను పసిగట్టి వారికి ప్రత్యేక చికిత్సలు చేస్తారన్నారు. అదే విధంగా గర్భిణులను ఆరోగ్య కేంద్రాల్లోనే కాన్పులు అయ్యేలా చర్యలు తీసుకొంటున్నట్లు వివరించారు. పుట్టిన పిల్లలకు సంవత్సరం లోపు ఏసమయంలో ఎలాంటి టీకాలు వేయాలన్న అంశాలను తెలిపారు. ప్రతి ఆరోగ్య కేంద్ర నుంచి సంరక్షణా డేటాను సేకరిస్తున్నామన్నారు. జిల్లాలోని కుప్పంలో బాల్య వివాహాలు అధికంగా వున్నాయనీ, అన్నిచోట్లా బాల్యవివాహాలను అరికట్టాల్సి అవసరముందన్నారు. గర్భవతి సమయం నుంచి ప్రభుత్వం ద్వారా పలు రకాల మందులను అందిస్తున్నామన్నారు. అనంతరం గర్భవతులు, చిన్నారులకు వేసే టీకాలు, రక్తహీతనతో వున్న గర్భవతులు వంటి రికార్డులను తనిఖీ చేసి సంతృప్తిని వ్యక్తం చేసారు. మండల వైద్యాధికారి మోనా, జిల్లా అధికారులు రామ్‌మోహన్, శ్రీనివాసులు, ఎఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

## గణితం పట్ల భయాన్ని విడిచిపెట్టాలి



**కాటిపేరి(చౌడేపల్లి), డిసెంబర్ 2 ప్రభాతవార్త** విద్యార్థులకు గణితం పట్ల వున్న భయాన్ని విడిచి పెట్టాలని ప్రధానోపాధ్యాయుడు అశ్వర్థనారాయణ అన్నారు. మండలంలోని పంచాయతీ కేంద్రం కాటపేరి ఉన్నతపాఠశాలలో గణితావధాని అయిన అరుణ శివప్రసాద్‌చే గణిత అష్టావధానం నిర్వహించారు. ఈ కార్యక్రమం ద్వారా గణితం పట్ల విద్యార్థుల్లో వున్న భయం తొలగుతుందన్నారు. అనంతరం వారిని ఘనంగా సత్కరించారు. దూరదర్శన్ విశ్రాంత ఉపాధ్యాయుడు నారాయణ, తిరుపతి నెల్లూరు మునిలక్ష్మి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## కౌసల్య పరీక్షలకు ఏడుగురు హాజరు



**చౌడేపల్లి, డిసెంబర్ 2 ప్రభాతవార్త** ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు పరచుతున్న కౌలస్య పరీక్షలకు ఏడుగురు హాజరయ్యారు. ఇంటి నుంచి పనిచేసుకొనే సౌలభ్యాన్ని కల్పిస్తూ ఇటీవల సచివాలయాల పరిధిలోని డిగ్రీ పూర్తయి అర్హతగలవారిని వర్క్‌ఫ్రం హోమ్ చేసుకొనేందుకై పేర్లను నమోదు చేసుకున్నారు. ఈ క్రమంలో మంగళవారం మండలంలోని సచివాలయాల పరిధిలో 28మంది పరీక్షలకు హాజరు కావాల్సి వుండగా 7గురు మాత్రమే హాజరైనట్లు అధికారులు తెలిపారు. పలు చోట్ల సర్వర్లు పనిచేయక పోవడం మరికొందరు రీషెడ్యూల్ చేశారన్నారు.

## కళ్యాణ్ శ్రీనివాస్‌ను కలిసిన కోలా



**పుంగనూరు, డిసెంబర్ 2 ప్రభాతవార్త** జనసేన పార్టీ రాష్ట్ర ప్రోగ్రామ్స్ కమిటీ ఛైర్మన్ కళ్యాణ శ్రీనివాస్‌ను నియోజకవర్గ జనసేన నాయకుడు కోలా సోమశేఖర్ మంగళవారం కేంద్ర పార్టీ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి అభినందనలు తెలిపారు.రాష్ట్ర పోలీస్ హౌసింగ్ కార్పొరేషన్ ఛైర్మన్‌గా కళ్యాణ్ శ్రీనివాస్ నియామకం కావడం హర్షించదగ్గ పరిణామం అన్నారు. జనసేన పార్టీలో చిత్తశుద్ధితో పనిచేసిన ప్రతి ఒక్కరికి గుర్తింపు ఉంటుందని కోలా సోమశేఖర్ పేర్కొన్నారు. కుల సోమశేఖర్‌తో పాటు నియోజకవర్గ నాయకులు ఇంచార్జి సిరివేలు చిన్నా రాయల్, పుంగనూరు సింగల్ విండో ఛైర్మెన్ పగడాలరమణ,రొంపిచర్లమార్కెట్‌కమిటీడైరెక్టర్ రెడ్డి శివ రాయల్ , మంజునాథ్ తదితరులు పాల్గొన్నారు.

## అజాగ్రత్త వల్లే అగ్ని ప్రమాదాలు



**పుంగనూరు రూరల్, డిసెంబర్ 2 ప్రభాతవార్త** కుటుంబాలలో ఫ్యాక్టరీలలో ఎక్కడైనా అజాగ్రత్త వాళ్ళని అగ్ని ప్రమాదాలు సంభవిస్తాయని ముందస్తు జాగ్రత్తలు ఉంటే ప్రమాదాలు నివారించవచ్చని అగ్నిమాపక కేంద్రా అధికారి సుబ్బరాజు అన్నారు. అగ్ని ప్రమాదాలపై ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులకు మంగళవారం అగ్నిమాపక కేంద్రంలో అవగాహన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఇళ్లలో వంట సమయాలలో గ్యాస్ వద్ద తీసుకోవాల్సిన జాగ్రత్తలు విద్యుత్ వైర్లు స్విచ్‌లు వద్ద తీసుకోవాల్సిన జాగ్రత్తలు వాటి నిర్వహణలో ఉండాల్సిన అవగాహన వాటి విషయాలను, ప్రమాదం జరిగినప్పుడు సురక్షితంగా బయటపడడం ప్రమాద నివారణకు తీసుకోవాల్సిన చర్యలను ప్రత్యక్షంగా విద్యార్థులకు వివరించారు. ప్రభుత్వ జూనియర్ కళాశాల అధ్యాపకులు విద్యార్థులు అగ్నిమాపక కేంద్ర సిబ్బంది పాల్గొన్నారు.

## తెదేపా కార్యకర్త మృతికి నివాళి



**చిత్తూరురూరల్, డిసెంబరు 2 ప్రభాతవార్త:** చిత్తూరు నగరపాలక పరిధిలో చిన్నమ్మగుడికి చెందిన తెదేపా కార్యకర్త వినోద్ మృతిపట్ల ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్ విచారం వ్యక్తం చేసారు. మంగళవారం ఎమ్మెల్యే తండ్రి జిజెఎం చారిటబుల్ ఫౌండేషన్ డైరెక్టర్ గురజాల చెన్నకేశవులనాయుడు వినోద్ మృతదేహానికి పూలమాల వేసి, కుటుంబసభ్యులను పరామర్శించి ధైర్యం తెలిపారు. అనంతరం ఎమ్మెల్యే తరపున రూ. 30వేలు ఆర్థికసాయం అందచేసి, పార్టీ తరపున అన్నివిదాలుగా ఆదుకుంటామని అండగా వుంటామని ధైర్యం చెప్పారు. ఈ కార్యక్రమంలో స్థానిక తెదేపా నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదాల పట్ల అప్రమత్తంగా ఉండాలి : ఎంవిఐ



**చౌడేపల్లి, డిసెంబర్ 2 ప్రభాతవార్త** రోడ్డు ప్రమాదాల పట్ల అప్రమత్తంగా వుండాలని పుంగనూరు ఎంవిఐ సుప్రియ అన్నారు. మండలంలోని విజయవాణి నగర్‌లో గల విజయవాణి విద్యాసంస్థల వద్దగల డ్రైవర్లు, విద్యార్థులకు రోడ్డు ప్రమాదాలు జరగకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలు, సంభవిస్తే ఏ విధంగా బయటపడాలన్న అంశాలపైన అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. పాఠశాలకు విద్యార్థులను తరలించే బస్సులకు అత్యవసర ద్వారాలు ఏర్పాటు చేయాలన్నారు. రోడ్డుపై వెళ్ళేటప్పుడు నిబంధనలు పాటించాలని డ్రైవర్లకు సూచించారు. ముఖ్యంగా అగ్ని ప్రమాదాలు సంభవించకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. విపత్కర పరిస్థితుల్లో రక్షణ పొందేందుకు చర్యలు తీసుకొనే విధానాన్ని వివరించారు. విజయవాణి సంస్థల డ్రైవర్లు, పాఠశాల విద్యార్థులు, ఎంవిఐ సిబ్బంది పాల్గొన్నారు.

## ఉచిత ఇసుకపై శివాలయంలో వైసిపి నేత ప్రమాణం



**పలమనేరు, డిసెంబర్ 2, ప్రభాతవార్త:** వైసిపి హయాంలో ఉచిత ఇసుక ఆరోపణలపై ఆ పార్టీ పట్టణ కన్వీనర్ హేమంత్‌కుమార్‌రెడ్డి మంగళవారం స్థానిక శివాలయంలో ప్రమాణం చేశారు. హేమంత్ కుమార్‌రెడ్డి ఇల్లు కట్టుకోవడానికి తన పలుకు బడి ఉపయోగించి ఇసుక అక్రమంగా తరలించి వాడుకు న్నట్లు ఈనెల 1న కొందరు తెలుగుదేశం నాయకులు ఆరోపించారు. ఇందుకు కౌంటర్‌గా హేమం త్‌కుమార్‌రెడ్డి ఉదయం చల్లటి నీటిలో మునిగి శివాలయం వద్ద తాను ఎలాంటి అక్రమాలకు పాల్ప డలేదని దమ్ముంటే తెలుగుదేశం నాయకులు కూడా తనపై ఆరోపణలను రుజువు చేస్తూ ప్రమాణం చేయా లని సవాల్ చేశారు. ఈ మేరకు ఆలయ అర్చకుల సమక్షంలో కర్పూరం వెలిగించి ప్రమాణం చేశారు.

## శివాలయం ఆస్తుల వేలం పాటల్లో రూ.8.81 లక్షల ఆదాయం



**పలమనేరు, డిసెంబర్ 2, ప్రభాతవార్త:** పలమనేరులో వెలసిన కాశీవిశ్వేశ్వరస్వామి ఆలయం గుత్త ఆస్తులకు మంగళవారం జరిగిన వేలం పాటల్లో రూ.8.81 లక్షల ఆదాయం లభించింది. పలమనేరు పట్టణంలోని సర్వే నెంబరు 467లో 16 సెంట్లు ఖాళీ స్థలానికి 11 ఏళ్ళ లీజుకు, రెండు సెంట్లు గల మూడు షాపుల గదులకు మూడేళ్ళ లీజుకు బహిరంగ వేలం పాటలు జరిగాయి. ఆలయ ఆవరణలో జరిగిన ఈ వేలం పాటలకు కర్నూలు దేవాదాయశాఖ ఉప కమీషనర్ గురుప్రసాద్ పర్యవేక్షణలో చిత్తూరు సహాయ కమీషనర్ చిట్టెమ్మ, తనిఖీ దారు శశికుమార్, మదనపల్లె డివిజన్ కార్యనిర్వహణాధికారి కమలాకర్, పలమనేరు శివాలయం పాలకమండలి ఛైర్మన్ మురళీక్రిష్ణ కమిటీ సభ్యులు, అర్చకులు హాజరయ్యారు.

# రాష్ట్రంలో విచ్చలవిడిగా గంజాయి విక్రయాలు : నేదురుమల్లి



వెంకటగిరి, డిసెంబర్ 2 ప్రభాతవార్త: ఎంతో ప్రశాంతంగా ఉన్న నెల్లూరు కూటమి ప్రభుత్వంలో హత్యలకు నిలయంగా మారిందని వెంకటగిరి నియోజకవర్గ వైసిపి ఇన్చార్జ్ నేదురుమల్లి రాంకుమార్‌రెడ్డి తెలిపారు. వెంకటగిరిలోని ఎన్‌జేఆర్ భవనంలో ఆయన విలేకరుల సమావేశం నిర్వహించారు. గంజాయి స్మగ్లింగ్‌లో పెద్దల హస్తం ఉందని ప్రచారం జరుగుతున్నట్లు చెప్పారు. గూడూరు నెల్లూరులో కలుపుతామని ఎన్నికల ముందు సీఎం చంద్రబాబు నాయుడు, మంత్రి నారా లోకేష్ లు హామీ ఇచ్చి నెరవేర్చలేదు అన్నారు. వైసిపి ప్రభుత్వం అందరికీ ఆమోదయోగంగా ఉండే విధంగా జిల్లాలు, డివిజన్లో ఏర్పాటు చేసినట్లు చెప్పారు ఏర్పాటు చేసినట్లు చెప్పారు. అప్పటి ఎమ్మెల్యే రామ్‌నారాయణరెడ్డి రాపూరు, కలువాయి, సైదాపురం మండలాలను నెల్లూరు జిల్లాలో ఆయన స్వార్థం కోసం కలుపుకున్నట్లు చెప్పారు. ఇప్పుడు గూడూరు డివిజన్ లో కలిసాయని తెలిపారు. కాగా డక్కిలి మండలం ఆల్తూరు పాడు గ్రామం వద్ద నిర్మించే సమ్మర్ స్టోరేజ్ ట్యాంక్ పనులను ఆపించినట్లు తెలిపారు. అప్పట్లో పనులు చేస్తుండగా కాంట్రాక్టర్లు బెదిరించి పనులు జరగకుండా చేశారని తెలిపారు. ఆయన వెంట మున్సిపల్ వైస్ చైర్మన్ బాలయ్య, జిల్లా తెలికం సలహా మండలి సభ్యులు హరికృష్ణ, కౌన్సిలర్లు ఎంఎ నారాయణ, కళ్యాణి, ధనియాల రాధా, పట్టణ కన్వీనర్ ప్రసాద్ రెడ్డి, బాలాయపల్లి మండల కన్వీనర్ కళ్యాణ్ రెడ్డి, నాయకులు సతీష్, దశరథరామిరెడ్డి, మురళీకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## వీడని వర్షం.. జనజీవనానికి ఆటంకం





కోట, డిసెంబర్ 2 ప్రభాతవార్త: దిత్వా తుపాను ప్రభావంతో కోట మండల వ్యాప్తంగా ఎడతెరిపిలేని వర్షం కురిసింది. వాతావరణ శాఖ హెచ్చరికల నేపథ్యంలో అధికార యంత్రాంగం ఇప్పటికే అప్రమత్తమై చర్యలు చేపట్టింది. సముద్ర తీర ప్రాంతంలో తహశీల్దార్ కె.జయజయరావు ముందస్తు జాగ్రత్త చర్యలు చేపట్టారు. సముద్రంలోకి మత్స్యకారులు వేటకు వెళ్లవద్దని సూచించారు. కోట మండలంలో 145 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదైంది.

**చెరువులను తలపిస్తున్న పొలాలు:**

తుపాను ప్రభావంతో వర్షం కురిసి పొలాల్లో నీరు చేరడంతో చెరువులను తలపిస్తున్నాయి.రబీ సీజన్ ప్రారంభమైన నేపథ్యంలో వరి నాట్లు వేసుకోవడంలో రైతులు తలమునకలై ఉన్నారు. కోట మండలంలో 60 శాతం వరినాట్లు పూర్తి చేశారు.

**చెరువులకు జలకళ:**

ఇటీవల కురిసిన వర్షాలకు మండలంలో దాదాపు అన్ని చెరువులు జలకళ సంతరించుకున్నాయి. మళ్లీ దిత్వా తుపాను కారణంగా స్వర్ణముఖి నది, చల్లా కాలువలు నీటి ప్రవాహం చేరింది. చల్లా కాలువను తహశీల్దార్ కె.జయజయరావు పరిశీలించారు.

## నాయుడుపేటలో మోస్తరు వర్షం

నాయుడుపేట రూరల్, డిసెంబర్ 2 ప్రభాతవార్త: దిత్వా తుపాను ప్రభావంతో నాయుడుపేట ప్రాంతంలో మోస్తరు వర్షం కురిసింది. గత మూడురోజులుగా వర్షాలు కొనసాగుతున్నాయి. వర్షాలకు చలిగాలులు తోడుకావడంతో చిన్నపిల్లలు, వృద్ధులు అవస్థలు పడుతున్నారు. వర్షాలతో రోడ్లపై నీరు నిలిచి వాహనదారులు, పాదచారులు ఇబ్బందులు పడ్డారు.

## నియోజకవర్గ అభివృద్ధికి సహకరించండి : ఎమ్మెల్యే నెలవల



సూళ్లూరుపేట, డిసెంబర్ 2 ప్రభాతవార్త: తిరుపతి జిల్లాలోని సూళ్లూరుపేట నియోజకవర్గ అభివృద్ధికి నిధులు మంజూరు చేసి సహకరించాలని ఎమ్మెల్యే నెలవల విజయశ్రీ కోరారు. మంగళవారం డిఆర్‌సి సమావేశంలో ఆమె పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా ఇన్‌ఛార్జ్ మంత్రి అనగాని సత్యప్రసాద్‌ను కలిసి ఆయనకు నియోజకవర్గంలోని పలు సమస్యలను వివరించారు. నియోజకవర్గంలో పెండింగ్‌లో ఉన్న వివిధ పనులకు సంబంధించి నిధులు మంజూరు చేసే విధంగా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. అనంతరం డిఆర్‌సి సమావేశంలో పాల్గొని నియోజకవర్గంలో ఉన్న వివిధ సమస్యలపై చర్చించారు. ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ ఎస్.వెంకటేశ్వర్‌తో పాటు వివిధ శాఖలకు చెందిన జిల్లా అధికారులు, ఎమ్మెల్యేలు పాల్గొన్నారు.

## ఆగని వర్షంతో అగచాట్లు

సూళ్లూరుపేట, డిసెంబర్ 2 ప్రభాతవార్త: దిత్వా తుపాను ప్రభావంతో గత మూడురోజులుగా ఆగకుండా కురుస్తున్న వర్షాలతో ప్రజలు అగచాట్లు పడుతున్నారు. మంగళవారం జల్లులుగా తెరపి లేకుండా కురుస్తూనే ఉంది. దీంతో మండల పరిధిలోని దొండకాలువ, మల్లి కాలువ, పుచ్చ కాలువలకు నీరు చేరుకుంటోంది. అలాగే సూళ్లూరుపేట పట్టణం పరిసర ప్రాంతాల్లోని కాళంగి నది, పాముల కాలువ, నెర్రి కాలువలకు నీరు చేరుతుండటంతో, ఇదే విధంగా వర్షం కొనసాగితే వరద ముంపు పొంచి ఉందని ప్రజలు భయాందోళన వ్యక్తం చేస్తున్నారు. ఆగని వర్షంతో పట్టణంలోని పలు లోతట్టు ప్రాంతాలు జలమయమయ్యాయి. మున్సిపాలిటీ ఆధ్వర్యంలో కచ్చా కాలువలను తవ్వి వర్షపు నీటిని వెలుపలకు పంపే ప్రయత్నాలు చేస్తున్నారు. మరోవైపు భారీ వర్షంతో ఎటువంటి ముప్పు వాటిల్లినా సమర్థవంతంగా ఎదుర్కొనేందుకు ఏర్పాటు చేసిన కంట్రోల్ రూమ్‌లో అధికారులు సిద్ధంగా ఉన్నారు.

## చల్లాకాలువను పరిశీలించిన తహిసీల్దార్



కోట,డిసెంబర్ 2 ప్రభాతవార్త : గత మూడు రోజులుగా కోట మండలంలో భారీ వర్షాలు కురుస్తున్నాయి. తిరుపతి జిల్లాలోని ఎగువ ప్రాంతంలో నీళ్ల వదలడంతో ఇక్కడ చల్లా కాలువ, మామిడి కాలువ, స్వర్ణముఖినదికి నీటి ప్రవాహం చేరుతోంది. ఆక్రమంలో మంగళవారం తహిసీల్దార్.కె.జయజరావు చల్లా కాలువ వరద ప్రవాహాన్ని పరిశీలించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ భారీ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో ప్రజలు అవసరం అయితే తప్ప ఇళ్లల్లోనుంచి బయటకు రావద్దని సూచించారు. ఆయన వెంట, ఎంపిడివో దీలిప్ కుమార్, నీటిపారుదలశాఖ ఎఇ మునిరత్నం,తదితరులు ఉన్నారు.

## ఘనంగా ఓబుల్‌రెడ్డి శత జయంతి వేడుకలు



శ్రీసిటీ, డిసెంబర్ 2 ప్రభాతవార్త : నిప్పో బ్యాటరీస్ పరిశ్రమ వ్యవస్థాపకులు స్వర్గీయ పొట్టిపాటి ఓబుల్‌రెడ్డి శత జయంతి వేడుకలు మంగళవారం తడ నిప్పో పరిశ్రమ నందు ఘనంగా నిర్వహించారు. ఓబుల్ రెడ్డి శత జయంతి సందర్బంగా వారి స్మారకంగా ఐదు రూపాయల పోస్టల్ స్టాంపు ఆవిష్కరించారు ఈ సందర్బంగా నిప్పో పరిశ్రమ ప్రతినిధులు మాట్లాడుతూ భారతదేశంలో ప్రపంచ దేశాల పరిశ్రమలు ఆధిపత్యం సాగుతున్న సమయంలో 1972లో ఓబుల్ రెడ్డి నిప్పో బ్యాటరీస్ పరిశ్రమను స్థాపించి ప్రపంచ స్థాయిలో పరిశ్రమకు గుర్తింపు తీసుకొచ్చారని నిప్పో బ్యాటరీస్ భారతదేశంలో ప్రతి ఇంటిలో వినియోగిం చాలన్నదే ఓబుల్ రెడ్డి ఓబుల్ రెడ్డి లక్ష్యమని ఎంతో వెనుకబడిన ప్రాంతమైన తడలో పరిశ్రమ ఏర్పాటు చేసి అనేక మందికి ఉపాధి కల్పించారని కార్మికులను కుటుంబ సభ్యులుగా ఓబుల్‌రెడ్డి భావించేవారని పాఠశాలలు, దేవాలయాలు, వృద్ధాశ్రమాలు, హాస్పిటల్ నిర్వహణతోపాటు అనేక సేవా కార్యక్రమాలు నిర్వహించారు పేర్కొన్నారు జయంతి సందర్బంగా కార్మికులకు క్రీడా పోటీలు నిర్వహించి గెలుపొందిన వారికి బహుమతులు అందజేశారు. ఓబుల్ రెడ్డి చేసిన సేవలు 200సంవత్సరాలైనా స్థిరస్థాయిగా నిలిచిపోతాయని పేర్కొన్నారు.

## తడ మండలంలో భారీ వర్షపాతం నమోదు

శ్రీసిటీ, డిసెంబర్ 2 ప్రభాతవార్త: దిత్వా తుపాను ప్రభావంతో తడ మండలంలో మంగళవారం ఉదయం నుండి ఎడతెరిపి లేకుండా భారీ వర్షాలు కురిసాయి లోతట్టు ప్రాంతాలు జల మయమయ్యాయి కొన్ని ప్రాంతాలలో ఇళ్లల్లోకి నీరు చేరాయి పంట పొలాలు నీట మునిగాయి గ్రామాలకు రవాణా వ్యవస్థ స్తంభించింది అధికారులు లోతట్టు ప్రాంతాల ప్రజలను అప్రమత్తం చేశారు. సురక్షిత ప్రాంతాలకు తరలించేందుకు చర్యలు చేపట్టారు. ఎంపీడీవో శేఖర్ నాయక్ మండలంలోని లోతట్టు ప్రాంతాలను పర్యటించారు. సహాయక చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. ఆస్తి నష్టం జరగకుండా చర్యలు ముమ్మరం చేశారు. రాత్రి వేళల్లో అధికారులు గ్రామాలలో అందుబాటులో ఉండాలని ఆదేశించారు.

## రైతులకు ప్రభుత్వం అండగా ఉంటుంది : ఎమ్మెల్యే





వెంకటగిరి, డిసెంబర్ 2 ప్రభాతవార్త : రైతులకు కూటమి ప్రభుత్వం ఎప్పుడు అండగా ఉంటుందని ఎమ్మెల్యే కురుగొండ్ల రామకృష్ణ తెలిపారు. మండల పరిషత్ కార్యాలయంలో దిత్వ తుఫాను నష్టాలపై అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ కొరత లేకుండా యూరియాను సరఫరా చేస్తున్నట్టు తెలిపారు. రైతులకు కూటమి ప్రభుత్వంలోనే పథకాలు అమలు జరుగుతోందని చెప్పారు. తుఫాన్ వల్ల స్వల్పంగా నష్టం జరిగిందన్నారు. 20కోట్ల రూపాయలతో జరిగిన నష్టాల్ని పునర్నిర్మాణం చేస్తామని తెలిపారు. 21 చెరువులు మాత్రమే నిండాయని మిగిలిన చెరువులు నిండలేదని నీటిపారుదలశాఖల అధికారులు చెప్పినట్లు తెలిపారు. తెలుగుగంగ కాలువ నీటిని చెరువులకు నింపుకోవచ్చని చెప్పారు. రైతులకు పూర్తిస్థాయిలో సహాయ సహకారాలు అందిస్తామని చెప్పారు. గూడూరు వెంకటగిరి రోడ్డు పనులను పూర్తి చేయాలని ఆర్‌అండ్‌బి శ్రీనివాసరావును ఆదేశించారు. పనులను కాంట్రాక్టర్ సక్రమంగా చేయడం లేనందు వల్ల రద్దు చేయాలని కూడా చెప్పారు. నెలరోజుల రోడ్డు పనులు మాత్రం పూర్తి చేయించాలని డిఈ చెప్పారు.మున్సిపాలిటీలో మహిళలకు జిమ్మును ఏర్పాటు చేస్తామని కమిషనర్ వెంకటరామిరెడ్డి తెలిపారు.తుఫాను నష్టాలపై అధికారులతో సమీక్షించారు. సమావేశంలో డిసిఎంఎస్ చైర్మన్ నాగేశ్వరరావు,ఎంపిపీ తను రెడ్డి, సిఐ ఏవిరమణ ఎంపీడీవో గుణశేఖర్‌రెడ్డి, పంచాయతీరాజ్ డిఇ లక్ష్మినారాయణ, ఏడిఏ అనసూయ,ఏవో సుజాత ఉద్యానశాఖ అధికారి ఆనందరెడ్డిలు పాల్గొన్నారు.

## కాజ్‌వేలను పరిశీలిస్తున్న అధికారులు



వాకాడు, డిసెంబర్ 2 ప్రభాతవార్త: దిత్వా తుఫాన్ ప్రభావంతో గత మూడు రోజుల నుండి కురుస్తున్న వర్షాలను కాజ్ వే, వాగులు, వంకలు మంగళవారము అధికారులు పరిశీలించారు. వాకాడు మండలంలోని స్వర్ణముఖి నది గంగన పాలెం పొర్లు కట్టలు, స్వర్ణముఖి నదిలో లెవెల్ బ్రిడ్జి, తూపిలి పాలెం గ్రామంలోని బంగాళాఖాతం సముద్రంలో ఎగిసిపడుతున్న అలలను అధికారులు పరిశీలించి ముందస్తుగా అధికారులు ప్రజలను అప్రమత్తం చేసి తగు సూచనలు సలహాలను అందజేశారు. తూపిలి పాలెం సముద్ర తీరాన నివసిస్తున్న మత్యకారులను సముద్రంలోకి వేటకు వెళ్లరాదని సూచించారు. అవసరమైతే తప్ప ప్రజలు ఇళ్లలోనే ఉండాలని అధికారులు సూచించారు. ఈ పర్యటనలో తహసిల్దార్ సయ్యద్ ఇక్బాల్, ఎంపీడీవో సాయిప్రసాద్, రెవెన్యూ ఇన్స్పెక్టర్ అఖిల్, పోలీసు బృందం, వివిధ శాఖల అధికారులు తదితరులు ఉన్నారు.

# గూడూరు డివిజన్

## అకాడమిక్ ఇన్స్ట్రక్టర్ పోస్ట్‌కు దరఖాస్తును చేసుకోండి

వాకాడు, డిసెంబర్ 2 ప్రభాతవార్త: మండల పరిధిలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల మొనపాలెం నందు ఈ నెల 3వ తేదీ నుండి 5వ తేదీ వరకు అకాడమిక్ ఇన్స్ట్రక్టర్ పోస్ట్‌కు దరఖాస్తులను చేసుకోవాలని ఎంఈఓ నసీం అలి తెలిపారు. మంగళవారం ఎంఈఓ స్థానిక విలేకరులతో మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు ఈ అకాడమిక్ ఇన్స్ట్రక్టర్ పోస్టు భర్తీ కొరకు పోస్ట్‌ను మంజూరు చేసిందని అన్నారు. అర్హత కలిగిన ప్రతి ఒక్కరూ ఈనెల మూడవ తారీకు నుండి 5వ తారీఖు సాయంత్రం ఐదు గంటలు సమయం వరకు వాకాడులో విద్యాశాఖ కార్యాలయంకు దరఖాస్తులను అందజేయాల్సిందిగా ఎంఈఓ నసీం అలి తెలిపారు.

## రోడ్ల నిర్మాణానికి ఎమ్మెల్యే నిధులు మంజూరు చేయించారు

బాలాయపల్లి, డిసెంబర్ 2 ప్రభాతవార్త:మండలంలోని ఎస్సీ ఎస్టీలకున్న స్మశానాలకు రోడ్లు నిర్మించేందుకు ఎమ్మెల్యే కురుగొండ్ల రామకృష్ణ నిధులు మంజూరు చేయించారని మండల టిడిపి అధ్యక్షులు రాయి సత్యం నాయుడు తెలిపారు. మండలంలోని పార్టీ నాయకులు రోడ్ల నిర్మాణానికి ప్రతిపాదనలు పంపించాలని తెలిపారు. జిల్లా కలెక్టర్ డాక్టర్ వెంకటేశ్వర్, ఎమ్మెల్యే రామకృష్ణ నిధులు మంజూరు చేయించాలని తెలిపారు. ఇంజనీరింగ్ సిబ్బంది ద్వారా అవసరమైన సోషల్ వాళ్లకు నిధుల కోసం ప్రతిపాదనలు సిద్ధం చేయాలని తెలిపారు.

## చేనేత కార్మికులను ప్రభుత్వం ఆదుకోవాలి



గూడూరు, డిసెంబర్ 2 ప్రభాతవార్త: పట్టణంలోని సబ్ కలెక్టర్ కార్యాలయం ఎదుట మంగళవారం గూడూరు నియోజకవర్గ చేనేత కార్మిక సంఘ నాయకులు తుఫానుల కారణంగా వారు ఎదుర్కొంటున్న సమస్యలపై ప్రభుత్వం స్పందించి న్యాయం చేయాలని నిరసన వ్యక్తం చేశారు. అనంతరం ఏఓకి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా చేనేత కార్మిక సంఘం జిల్లా కన్వీనర్ రాయవరపు శ్రీనివాసులు మాట్లాడుతూ గత అక్టోబర్ నెల నుండి తుఫానుల కారణంగా కురిసిన భారీ వర్షాలకు చేనేత మగ్గం గుంటల్లో నీరు చేరి నియోజకవర్గంలోని గూడూరు, చిల్లకూరు, కోట, వాకాడు, చిట్టమూరు మండలాల్లోని గ్రామాల్లో ఉన్న చేనేత కార్మికులు పనులు లేక తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని, ఓటమి ప్రభుత్వం ఎన్నికలకు ముందు చేనేత కుటుంబాలకు సంవత్సరానికి 25.వేల రూపాయలు నగదు, 200 యూనిట్ల కరెంటు ఇస్తామని హామీ ఇచ్చారని, ప్రభుత్వం వెంటనే స్పందించి తమకు న్యాయం చేసి, ఆదుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో చేనేత కార్మిక సంఘాల నాయకులు నారా వెంకటప్పయ్య, జె మురళి, కన్న బ్రహ్మయ్య, నారాయణ, గురుబాబు, కటికాల శ్రీనివాసులు, సిహెచ్ వెంకటేశ్వర్లు, జక్కం విశ్వేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## హామీలు వెంటనే అమలు చేయాలి : సిఐటియు



మున్సిపల్ కార్మికులకు గత జులైలో రాష్ట్రవ్యాప్తంగా ఇంజనీరింగ్, కార్మికులు, పారిశుద్ధ్య కార్మికులు పలు డిమాండ్స్ పై సమ్మె చేయడం జరిగిందని, సమ్మె కాలపు జీతం చెల్లించేందుకు ముఖ్యమంత్రి వర్యులు అంగీకరించడం జరిగిందని సంబంధిత జీవో జారీ చేయాలని సిఐటియు నాయకులు డిమాండ్ చేసారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పదవి విరమణ వయస్సు 62 ఏళ్లకు పెంపు గ్రాడ్యుయేట్ పెంపు, సిక్ డెత్, రిటైర్మెంట్ అయిన వారి స్థానములలో పిల్లలకు ఉద్యోగాలు ఇవ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ సంఘం జిల్లా అధ్యక్షులు ధారా కోటేశ్వరరావు, గూడూరు ప్రాంతీయ కార్యదర్శి జోగి శివకుమార్, బివి రమణయ్య పామంజి మణి, అడపాల ప్రసాద్, ఏంబేటి చంద్రయ్య, ఎస్.కె.జిలాని, పి.మణి, పి. పెంచలమ్మ, డి.మణమ్మ, గండికోట మధు తదితరులు పాల్గొన్నారు.

## నిందితులను కఠినంగా శిక్షించాలి : సిపిఎం డిమాండ్





గూడూరు, డిసెంబర్ 2 ప్రభాతవార్త: గంజాయి ముఠా చేతిలో హత్యకు గురి అయిన పెంచలయ్య హత్యకు నిరసనగా తిరుపతి జిల్లా గూడూరులోని టవర్ క్లాక్ సెంటర్లో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహం వద్ద మంగళవారం సిపిఎం, సిఐటియు, కెవిపిఎస్ ప్రజా సంఘాల ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం చేపట్టడం జరిగింది. నాయకులు మాట్లాడుతూ గంజాయి వ్యాపారానికి వ్యతిరేకంగా, యువతకు బానిసలు కావద్దని అవగాహన కల్పిస్తూ ఉన్నందున గంజాయి ముఠా సభ్యులు అతికి రాతకంగా హత్య చేయడం జరిగిందని. ప్రజానాట్యమండలి నెల్లూరు రూరల్ కమిటీ కార్యదర్శి కామ్రేడ్ పెంచలయ్య ను గంజాయి ముఠా అతికిరాతంగా చంపబడడం జరిగిందన్నారు. ప్రభుత్వ పోలీసు యంత్రాంగం పెంచలయ్యను హత్య గావించబడిన ముఠా సభ్యులు పట్ల కఠినంగా చర్యలు చేపట్టి, కఠినంగా శిక్షించాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో గూడూరు ప్రాంతీయ కార్యదర్శి జోగి. శివకుమార్,బి.వి.రమణయ్య, ఏంబేటి చంద్రయ్య,అడపాల ప్రసాద్,ఎస్.డి.రఫీ,ఎస్.కె.జిలాని భాష, యేకుల రమణయ్య, గండి కోట మధు, వెంకట్రావు, ఎస్.ముత్యాలయ్య, ధారా కోటేశ్వరరావు, గూడూరు మనీ,పి.పెంచలమ్మ, పి.మణి, బి.చంద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

## అకడమిక్ ఇన్స్ట్రక్టర్ పోస్టుకు దరఖాస్తు చేసుకోండి

గూడూరు రూరల్, డిసెంబర్ 2 ప్రభాతవార్త : జడ్పీ బాయ్స్ హై స్కూల్ నందు స్కూల్ అసిస్టెంట్ సంస్కృతం పోస్ట్ ఒక ఖాళీగా ఉన్నది. సదరు పోస్టుకు అకాడమిక్ ఇన్స్ట్రక్టర్ నియామకానికి పత్రికా ప్రకటన జారీ చేయడమైనది.

# నైపుణ్యం కల్గిన శ్రామికశక్తిని బలోపేతంకు క్వాంటమ్ నాలేడ్జ్

శ్రీకాళహస్తి, డిసెంబర్ 2 ప్రభాతవార్త : నైపుణ్యం కల్గిన శ్రామిక శక్తిని బలోపేతం చేటయానికి క్వాంటమ్ నాలెడ్జ్ క్లస్టర్‌తో కలసి తిరుపతి ఐఐటి పనిచేస్తుందని డాక్టర్ అరిజిత్ శర్మ అన్నారు. తిరుపతి ఐఐటిలో జరుగుతున్న నాలుగురోజుల అవగాహన సదస్సుల్లో మంగళవారం జరిగిన సెషన్స్‌లో ఎన్నో ఆలోచనాత్మక ఆవిష్కరణలు జరిగాయి.తిరుపతి ఐఐటిలోని క్వాంటం కంప్యూటింగ్,క్వాంటం ఆల్గోరిథం మరియు క్వాంటం సమాచారంపై తన తొలిజాతీయ స్థాయి హ్యాండ్స్-ఆన్ వర్క్‌షాప్ నిర్వహిస్తున్నట్లు వివరించారు. ఐఐటిలో పలు అవిష్కరణలకు డైరెక్టర్ ప్రొఫేసర్ సత్యనారాయణ చేపడుతున్న కృషిని పలువురు వక్తలు అభినందించారు.భారత ప్రభుత్వం సైన్స్ అండ్ టెక్నాలజీ విభాగం దేశ ప్రదాన జాతీయ క్వాంటమ్ మిషన్ కార్యక్రమం కింద నాల్జెడ్జ్ భాగస్వామిగా సెంటర్ ఫర్ డెవలప్‌మెంట్ ఆఫ్ అడ్వాన్సుడ్ కంప్యూటింగ్ కింద చెన్నైలోని ఐఐటి నిధులు సమకూర్చుతుందన్నారు. నేషనల్ క్వాంటమ్ మిషన్ ఫ్రేమ్ వర్కు కింద నిర్వహించబడుతుందన్నారు. క్వాంటమ్ విద్య మరియు పరిశోధనలను స్కేల్ చేయటానికి స్వదేశీ నైపుణ్యంను పెంపొందించుటకు,క్వాంటమ్ టెక్నాలజీలలో నైపుణ్యం కలిగిన మానవ వనరులను బలోపేతం చేయటానికి జాతీయ,రాష్ట్ర ప్రాధాన్యతలతో (అమరావతి క్వాంటం వ్యాలీ) ప్రత్యక్ష అమరికలో తిరుపతి ఐఐటి ప్రయత్నాలను చేపట్టిందన్నారు.ఈ వర్క్ షాపును భౌతికశాస్త్ర విభాగంలో డాక్టర్ అరిజిత్‌శర్మ,డాక్టర్ అరవింద,ఐసర్‌లోని భౌతిక శాస్త్ర విభాగంలో డాక్టరన సంబుద్ద సన్యాల్ సమన్వయం చేసారు.ఈ వర్క్‌షాప్‌లో స్థానిక ఇంజనీరింగ్ విద్య సంస్థలు విశ్వ విద్యాలయాల నుంచి విద్యాసంస్థల నుంచి అధ్యాపకులు, పొరుగు రాష్ట్రాల విద్యాసంస్థల నుంచి 80 మందికి పైగా హాజరయ్యారు. క్వాంటం టెక్నాలజీలు పరిశోధన నమూనాల నుంచి స్కేలబుల్ పారిశ్రామిక, జాతీయ విస్తరణలకు పరిణామం చెందుతున్నపుడు భారత దేశశ్రామికశక్తిని సిద్ధం చేసే క్వాంటం విద్య,సాఫ్ట్ వేర్ శిక్షణ,ఆర్గోరిథం అభివృద్ధి మరియు అనుకరణ ఫ్రేమ్ వర్క్‌లను విస్తరించటానికి కొనసాగుతున్న జాతీయ ప్రయత్నాలను పూర్తి చేస్తుందని వక్తలు వివరించారు.

## వాతావరణ కాలుష్య నియంత్రణ అవసరం





తిరుపతి, డిసెంబర్ 2 ప్రభాతవార్త: శ్రీ వాత్సల్ గురుకుల విద్యాలయ, తనపల్లి మరియు ఆంధ్రప్రదేశ్ కాలుష్య నియంత్రణ మండలి మంగళవారం జాతీయ కాలుష్య నియంత్రణ దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ దినోత్సవాన్ని ఎపి కాలుష్య నియంత్రణ మండలి ప్రాంతీయ కార్యాలయం పర్యావరణ ఇంజనీరు సిహెచ్ రాజశేఖర్ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా అకాడమిక్ కోఆర్డినేటర్, శైలజ, ప్రిన్సిపల్ కె.దుర్గారావు మాట్లాడుతూ జాతీయ కాలుష్య నియంత్రణ దినోత్సవం సందర్భంగా కాలుష్య కారకాలు, వాటి నియంత్రణ బాధ్యతలు సంయుక్తంగా స్వీకరించాలన్నారు. ఈ కార్యక్రమంలో సహాయ పర్యావరణ ఇంజనీరు, వి.మదన మోహన్‌రెడ్డి మాట్లాడుతూ జాతీయ కాలుష్య నియంత్రణ దినోత్సవ ప్రాముఖ్యతను విద్యార్థులకు తెలియజేయాలన్నీరు. బొపాల్ గ్యాస్ ఉదంతము మానవాళికి చేసిన నష్టాన్ని, ఆలాంటి సంఘనలు పునరావృతం కాకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు.

## 3 మండలాలను తిరుపతి జిల్లాలో చేర్చండి

### మంత్రికి విజయ్‌బాబు విజ్ఞప్తి



పుత్తూరు, డిసెంబరు 2 ప్రభాతవార్త : చిత్తూరు జిల్లాలో వున్న నగరి నియోజకవర్గంలోని మూడు మండలాలను తిరుపతి జిల్లాలో చేర్చాలని కోరుతూ తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి పోతుగుంట విజయ్‌బాబు మంగళవారం రెవెన్యూ శాఖ, తిరుపతి జిల్లా ఇన్‌ఛార్జ్ మంత్రి అనగాని సత్యప్రసాద్‌కు వినతిపత్రం అందించారు. చిత్తూరు జిల్లాలో వున్న విజయపురం, నింద్ర, నగరి మండలాలను తిరుపతి జిల్లాలో కలపాలని తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడు తూ గత వైసిపి ప్రభుత్వ నిర్వాకం వల్ల నగరి నియోజకవర్గంలోని పుత్తూరు, వడమాలపేట మండలాలను తిరుపతి జిల్లాలోనూ, విజయపురం, నింద్ర, నగరి మండలాలను చిత్తూరు జిల్లాలోనూ కలిపారని తెలిపారు. దీని వల్ల చిత్తూరు జిల్లాలో వున్న మండలాల ప్రజలు తమ పనుల నిమిత్తం చిత్తూరు కలెక్టర్ కార్యాలయానికి వెళ్లేందుకు 100 కిలోమీటర్లు ప్రయాణించాల్సి వస్తోందన్నారు. దీని వల్ల ఆయా మండలాల ప్రజలు వ్యయ, ప్రయాసలకు లోనుకావాల్సి వస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. అభివృద్ధికి కూడా ఆటంకం ఏర్పడుతుందన్నారు. ఈ మూడు మండలాలను తిరుపతి జిల్లాలో చేర్చితే ప్రజలకు సౌకర్యంగా వుంటుందన్నారు. ప్రజలు కూడా అదే కోరుకుంటున్నారని, వారి కోరిక మేరకు తాను మంత్రికి వినతిపత్రం సమర్పించానని తెలిపారు. ఈ అంశాన్ని ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళతానని మంత్రి హామీ ఇచ్చారని తెలిపారు.

## లక్ష దీపోత్సవ కార్యక్రమాన్ని జయప్రదం చేయండి

పాలసముద్రం, డిసెంబర్ 2 ప్రభాతవార్త : మండలంలోని కృష్ణ జిమ్మాపురం గ్రామంలో వెలసిన శ్రీ ద్రౌపతి సమేత ధర్మరాజుల ఆలయ ప్రాంగణంలో వేద పండితుల పారాయణంతో కార్తీక పౌర్ణమి విశిష్టతను తెలియజేస్తూ లక్ష దీపోత్సవం కార్యక్రమం నిర్వహిస్తా మని నిర్వాహకులు తెలిపారు. మండల ప్రజలందరూ పాల్గొని స్వామివారికి పాత్రులై శివపార్వతుల కళ్యాణం తిలకించి అనంతరం లక్ష దీపోత్సవం కార్యక్రమంలో పాల్గొనవలసినదిగా ఆలయ ధర్మకర్త బాలయ్య నాయుడు మరియు కార్యనిర్వాహక కార్య దర్శి నాగరాజు కోరారు. లక్ష దీపోత్స కార్యక్రమంలో పాల్గొనే మహిళలందరికీ పూజా సామాగ్రి దేవాలయం వారి ఉచితంగా అందిస్తామని తెలిపారు. ముఖ్య అతిథిగా స్థానిక ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ డాక్టర్ థామస్‌ను నిర్వాహకులు ఆహ్వానించారు.

## పిఇఎస్‌లో ఆధార్..సంజీవని కేంద్రాలు

### - పిఇఎస్ ఛైర్మన్ ప్రొ.జవహర్ దొరస్వామి



కుప్పం, డిసెంబర్ 2 ప్రభాతవార్త: కుప్పం ప్రాంత ప్రజలకు ప్రభుత్వం ఆదేశాలతో పిఇఎస్ వైద్య కళాశాల ఆస్పత్రిలో ఆధార్ కేంద్రం, సంజీవని కేంద్రాన్ని ప్రారంభించినట్లు పిఇఎస్ విద్యాసంస్థల ఛైర్మన్ ప్రొఫెసర్ జవహర్ దొరసా ్వమి పేర్కొన్నారు. మంగళవారం పిఇఎస్ ఆస్పత్రిలో ఆధార్, సంజీవని, చిన్నపిల్లల ఆరోగ్య అభివృద్ధి కేంద్రాలను ప్రభుత్వ విప్ కంచర్ల శ్రీకాంత్, కడ ప్రాజెక్ట్ డైరెక్టర్ వికాస్ మర్మత్, పిఇఎస్ ఛైర్మన్ ప్రొఫెసర్ జవహర్ దొరసా ్వమి ప్రారంభించారు. ఈసందర్భంగా కంచర్ల శ్రీకాంత్, కడ పి.డి. వికాస్ మర్మత్‌లు మాట్లాడుతూ కుప్పం ప్రాంత ప్రజలకు పిఇఎస్ గొప్పవరమన్నారు. ఇక్కడ అన్ని రకాల సూపర్ స్పెషాలిటీ వైద్య సేవలు తక్కువ ఖర్చుతోనే లభిస్తున్నాయన్నారు. పిఇఎస్‌లో డిఐఎన్‌సి సెంటర్‌ను ప్రారంభించడం మంచి ఉదే ్దశమన్నారు. సిఎం చంద్రబాబునాయుడు కుప్పంలో తొలిసారిగా ప్రారంభించిన డిఐఎన్‌సి సెంటర్ త్వరలోనే చిత్తూరు జిల్లా, ఆపై రాష్ట్ర వ్యాప్తంగా సంజీవని పథకంగా అమలు చేయనున్నారన్నారు. ప్రొఫెసర్ జవహర్ దొరస్వామి మాట్లాడుతూ ప్రభుత్వం సహకారంతో ఆధార్ సెంటర్ ఏర్పాటుచేశామన్నారు. అలాగే కేర్‌అండ్‌గ్రో సేవలు సైతం అందుబాటులో తెచ్చామన్నారు. కార్యక్రమంలో సిఒఒ అజయ్‌కుమార్, మెడికల్ డైరెక్టర్ సురేష్ కృష్ణమూర్తి, అసోసియేట్ మెడికల్‌డైరెక్టర్లు రూప సురేష్, భరత్ సురేష్, డీన్ కృష్ణారావు, ఎంఎస్ సుబ్రమణ్య, వైస్ ప్రిన్సిపాల్ ర్యాలీ సుబ్బారావు,ఎఎంఎస్‌లు శ్రీధర్, నాగకిరణ్, మోహనరూప, రాజే ంద్ర నాయుడు, ఏరియా ఆస్పత్రి వైస్‌ఛైర్మన్ భాగ్యలక్ష్మి త్రిలోక్, హెచ్ఒడిలు, అధ్యాపకులు పాల్గొన్నారు.

## సఖి వన్ స్టాప్ సెంటర్ వాహనాన్ని ప్రారంభించిన మంత్రి

తిరుపతి కలెక్టరేట్, డిసెంబర్ 2 ప్రభాతవార్త: సమాజంలో హింసకు గురి అవుతున్న మహిళలు ఎవరైనా సరే సఖి వన్ స్టాప్ సెంటర్‌ను ఆశ్రయించవచ్చునని జిల్లా ఇంచార్జ్ మంత్రి మరియు రాష్ట్ర రెవెన్యూ, రిజిస్ట్రేషన్ మరియు స్టాంప్స్ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ పేర్కొన్నారు. మంగళవారం తిరుపతి కలెక్టరేట్ ప్రాంగణంలో సఖి వన్ స్టాప్ సెంటర్ వాహనాన్ని జిల్లా ఇంచార్జ్ మంత్రి, జిల్లా కలెక్టర్ డా.ఎస్.వెంకటేశ్వర్‌తో కలసి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో తిరుపతి, సూళ్ళూరుపేట ఎంఎల్ఏ లు ఆరణి శ్రీనివాసులు, నెలవల విజయశ్రీ, తుడా ఛైర్మన్ దివాకర్ రెడ్డి, రాష్ట్ర యాదవ కార్పొరేషన్ ఛైర్మన్ నరసింహ యాదవ్, రాష్ట్ర క్లీన్ అండ్ గ్రీన్, బ్యూటిఫికేషన్ ఛైర్మన్ సుగుణమ్మ,డిఆర్ఓనరసింహులు,ఐసిడిఎస్ వసంతబాయి పాల్గొన్నారు.

## స్మశానం కోసం మోకాళ్లపై నిలబడి..



పుంగనూరు, రూరల్ డిసెంబర్ 2 ప్రభాతవార్త : మా కులపోల్లు మరణిస్తే పాతి పెట్టేందుకు కూడా సరైన స్థలాలు లేవు... దయచేసి దళితులకు స్మశాన వాటికలు ఏర్పాటు చేయండి అంటూ ఎస్సీ ఎస్టీ సమావేశంలో దళిత నాయకుడు మోకాళ్లపై నిలబడి తహసిల్దార్‌కు విజ్ఞప్తి చేశారు. మంగళవారం ఉదయం అధికారులు ఎస్సీ ఎస్టీ మాంసం కమిటీ సమావేశం నిర్వహించారు. దళిత నాయకుడు రాజా విజిలెన్స్ కమిటీ సమావేశంలో మోకాళ్లపై నిలబడి దళితులకు పట్టణంలో ప్రత్యేక స్మశాన వాటికలు ఏర్పాటు చేయాలని మొరపెట్టుకున్నారు. ఇటీవల నక్క బండలో ఒకరు మరణించగా, దహనం చేయడానికి సరైన స్థలం లేక తీవ్ర ఇబ్బందులు పడ్డామని ఆవేదన వ్యక్తం చేశారు. మండలంలోని అనేక గ్రామాల్లో వంకలు, చెరువుల సమీపంలోనే స్మశానాలను కేటాయించడం వల్ల చాలా ఇబ్బందులు ఏర్పడుతున్నాయని మొరపెట్టుకున్నారు.

**DR. AMBEDKAR GLOBAL LAW INSTITUTE**
(Affiliated to S.V. University)
19-3-2J/F1/A20, K KCheruvu, Renigunta Road,
Tirupati, A.P, Ph: 8639808167

3/5 Year LL.B & LL.M Admission Notification 2025-26
SPOT ADMISSIONS UNDER CATEGORY – A

| S.No | Courses | Total Seats (Including EWS) | Reported | Vacant |
|---|---|---|---|---|
| 1 | 3 Yr. LL.B | 270 | 69 | 201 |
| 2 | 3 Yr. LL.B (Hons) | 270 | 54 | 216 |
| 3 | 5 Yr. BA, LL.B | 108 | 41 | 67 |
| 4 | 5 Yr. BA, LL.B (Hons) | 108 | 15 | 93 |
| 5 | 5 Yr. BBA, LL.B | 108 | 37 | 71 |
| 6 | 5 Yr. B.Com, LL.B | 108 | 13 | 95 |
| 7 | LL.M – Constitution & Legal Order | 18 | 12 | 6 |
| 8 | LL.M – Criminal Law | 18 | 12 | 6 |

Applications are available in the college office. Filled in applications with all necessary enclosures should be submitted on or before 5PM on 05.12.2025. Date of selection of Spot CAT-A candidates is on 06.12.2025. Admissions are purely based on merit and eligibility criteria prescribed by the AP Government, APSCHE & BCI.

**Principal**